
Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 325 | హైదరాబాద్ | శనివారం | 10 -08 - 2024 | పేజీలు: 8 | రూ.3/-









- అభివృద్ధికి చిరునామా అర్థంలో రేవంత్ వెల్లడి

## తెలంగాణ.. ఇకపై ఫ్యూచర్ స్టేట్

**తెలంగాణవీణ/హైదరాబాద్,ఆగస్టు 09:** ఇకపై తెలంగాణను 'ఫ్యూచర్ స్టేట్' అనే ట్యాగ్ లైన్‌తో పిలుద్దామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ పునర్నిర్మాణంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో సిటీ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో ఫ్యూచర్ స్టేట్‌కు తెలంగాణ పర్యాయ పదంగా నిలుస్తుందని చెప్పారు. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం.. కాలిఫోర్నియాలో ఇండియన్ కాన్సులేట్ జనరల్ నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. టెక్ యూనికార్న్ సీఈవోలను ఉద్దేశించి రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఐటీ యూనికార్న్ ప్రతినిధులను తెలంగాణకు ఆహ్వానించారు. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును తీర్చదిద్దుకుందామని సీఎం పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొత్త బ్రాండ్ తీసుకొచ్చారు. ఇకపై తెలంగాణను తెలంగాణ..ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కొత్త నినాదాన్ని వీలైనంత త్వరగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఇకపై రాష్ట్రానికి ఇదే ట్యాగ్‌లైన్‌గా నిలవనుందన్నారు.తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ముందడుగు వేశారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసురావడమే లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ఆయన...తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచవ్యాప్తంగా వివరాలు 2లో

## గ్రూప్- 2 పోస్టులు పెంచాలి

- కేటీఆర్‌కు నిరుద్యోగ జేఏసీ వినతి




**తెలంగాణవీణ/హైదరాబాద్,ఆగస్టు 09:** నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లు అమలయ్యే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావును నిరుద్యోగ జేఏసీ నాయకులు కోరారు. గ్రూప్-2కు సన్నద్ధమవుతున్న నిరుద్యోగ అభ్యర్థులు శుక్రవారం తెలంగాణభవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. గ్రూప్-2లో ఉద్యోగాల సంఖ్యను పెంచాలని, గ్రూప్-1 మెయిన్స్‌కు 1:100 నిష్పత్తిలో అనుమతించేవిధంగా ప్రభుత్వంపై నిరుద్యోగుల పక్షాన ఒత్తిడి పెంచాలని కోరుతూ కేటీఆర్‌కు వినతిపత్రం అందజేశారు. నిరుద్యోగ జేఏసీగా తాము కూడా భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వంపై దశలవారీగా ఉద్యమాలకు కార్యాచరణ రూపొందిస్తున్నామని ఈ సందర్భంగా వారు కేటీఆర్‌కు వివరించారు. బీఆర్ఎస్ పార్టీ పరంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని కేటీఆర్ వారికి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాల్సిందేనని స్పష్టంచేశారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో నిరుద్యోగ జేఏసీ నేతలు దామోదర్‌రెడ్డి, విక్రమ్‌తోపాటు కార్పొరేషన్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు తుంగ బాలు తదితరులు ఉన్నారు.

## ఆగస్టు 15లోపు రెండు లక్షల రుణమాఫీ

- వైరా సభ ద్వారా రైతులకు రుణవిముక్తి ప్రకటన
- రైతులతో ఆనాడు భారీ బహిరంగ సభ
- ఇందిరమ్మ రాజ్యంతో రైతుల్లో ఆనందం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి


2లో

## తిహార్ జైలు నుంచి మనీష్ సిసోడియా విడుదల



**తెలంగాణవీణ/ఢిల్లీ,ఆగస్టు 09:**ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసులో సంచలన పరిణామం చోటు చేసు కుంది. ఈ కేసులో భాగంగా అరెస్ట్ అయి తిహార్ జైల్లో ఉన్న ఆప్ నేత మనీష్ సిసోడియా శుక్రవారం విడుదల అయ్యారు. 18 నెలల సుదీర్ఘ విరామం తర్వాత సుప్రీంకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేయడంతో ఆయన జైలు నుంచి బయటకు వచ్చారు. జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తుది తీర్పును వెలువరించింది. కొద్ది రోజుల క్రితం ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు, ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు సైతం బెయిల్ మంజూరు కావడంతో ఆప్ నేతలు ఊపిరి పీల్చుకున్నారు.

## మోడీ ఫొటోను డీపీగా పెట్టుకోండి..

కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు


2లో

## 'కూటమి అభ్యర్థి ఎంపిక'పై ఉత్కంఠ



**తెలంగాణవీణ/అమరావతి,ఆగస్టు 09:**ఉమ్మడి విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సే ఉపఎన్నికలో కూటమి అభ్యర్థి ఎంపికపై ఉత్కంఠ నెలకొంది. క్షేత్రస్థాయిలో ఓట్ల అధ్యయనానికి.. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరుగురు సభ్యులతో కమిటీ వేశారు. ఈ కమిటీలో "గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణ మూర్తి, వంగలపూడి అనిత, పల్లా శ్రీనివాస రావులు మరియు జనసేన నుంచి పంచకర్ల రమేష్, భాజపా నుంచి విష్ణు కుమార్ రాజు లను కమిటీ సభ్యులు" గా నియమించారు. అర్బన్ మరియు రూరల్ కు సంబంధించి ఎన్ని ఓట్లున్నాయనే అంశంపై పూర్తి నివేదిక ఇవ్వాలని కమిటీని చంద్రబాబు ఆదేశించారు.ఎన్నికల ఫలితాల తర్వాత.. చాలా మంది స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఇప్పటికే కూటమికి మద్దతు తెలిపారని, అయితే కొంత మంది ఎంపీటీసీలు, జెడ్పీటీసీలను వైసీపీ ఇప్పటికే క్యాంపులకు తరలించిందని అధినేత దృష్టికి తెచ్చినట్లు తెలుస్తోంది. అభ్యర్థిగా ఎవరిని ప్రకటించినా.. ఆ వ్యక్తిని తప్పక గెలిపించుకొస్తామని, అయితే తుది నిర్ణయాధికారం మాత్రం పార్టీ అధినేతనే తీసుకుంటారని ఆ పార్టీ నేతలు చెప్తున్నారు. అయితే క్షేత్రస్థాయి స్థితిగతులను బేరీజు వేస్తూ.. తనకు నివేదించాలని సభ్యులకు చంద్రబాబు సూచించారు.

## సుంకిశాల పాపం బిఆర్ఎస్ ప్రభుత్వానిదే


2లో



## సుప్రీంలో కవిత బెయిల్ పిటిషన్

- సోమవారం విచారణకు వచ్చే ఛాన్స్

**తెలంగాణవీణ/న్యూఢిల్లీ,ఆగస్టు 09:** భారాస ఎమ్మెల్సీ కవిత సుప్రీంను ఆశ్రయించారు. దిల్లీ మద్యం విధానానికి సంబంధించి ఈడీ, సీబీఐ నమోదు చేసిన కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత దాఖలు చేసిన పిటిషన్లను తిరస్కరిస్తూ జులై 1న దిల్లీ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జాబితాలో కవిత పిటిషన్ లిస్ట్ అయింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వి.విశ్వనాథన్ ధర్మాసనం విచారణ చేపట్టనుంది. గత ఐదు నెలలుగా కవిత తిహాడ్ జైలులోనే ఉన్న విషయం తెలిసిందే.మరోవైపు.. దిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన దిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోదియా జైలు నుంచి శుక్రవారం విడుదలయ్యారు. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో తిహాడ్ జైలు నుంచి 17 నెలల తర్వాత ఈ సాయంత్రం బయటకు వచ్చారు.



## నీట్-పీజీ పరీక్ష వాయిదా కుదరదు

- వాయిదా పిటిషన్లను తిరస్కరించిన సుప్రీం

**తెలంగాణవీణ/న్యూఢిల్లీ,ఆగస్టు 09:** నీట్-పీజీ పరీక్షను వాయిదా వేసేందుకు సుప్రీం తిరస్కరించింది. ఈ పరీక్షను వాయిదా వేసి విద్యార్థుల జీవితాలను ప్రమాదంలోకి నెట్టలేమని వ్యాఖ్యానించింది. దేశంలో వైద్య విద్య పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో చేరేందుకు ఈ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు. ఈ తీర్పుతో షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 11న ఆదివారం ఈ పరీక్ష జరగనుంది. గత ఏడేళ్లుగా నీట్ పీజీ పరీక్షను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నిర్వహిస్తోంది. పేపర్ లీకేజీ ఆరోపణలు రాలేదు. అయితే, నీట్-యూజీ 2024 పరీక్షపై దేశ వ్యాప్తంగా తీవ్ర అభ్యంతరం వ్యక్తం కావడంతో, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా నీట్ పీజీ పరీక్షను కేంద్రం వాయిదా వేసింది. దేశవ్యాప్తంగా 185 నగరాల్లో ఆగస్టు 11న కంప్యూటర్ ఆధారిత విధానంలో రెండు షిఫ్టుల్లో పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష ఆధారంగా మెడికల్ పీజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.



# ఆదివాసీల పరిరక్షణకు ప్రభుత్వం కృషి

**- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వెల్లడి ఆదివాసీ సంస్కృతి ప్రత్యేకమైనది: మంత్రి సీతక్క**

**- ఘనంగా ఆదివాసీ దినోత్సవం**



**తెలంగాణవీణ/హైదరాబాద్,ఆగస్టు 09:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఘనంగా వేడుకలను నిర్వహించింది. హైదరాబాదులోని బంజారాహిల్స్ లో ఉన్న కుమ్రం భీమ్ ఆదివాసి భవన్ లో జరిగిన ఈ వేడుకలలో ముఖ్య అతిథులుగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,ంచాయితీరాజ్ శాఖామాత్యులు దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నివసిస్తున్న ఆదివాసులది ప్రత్యేకమైన సంస్కృతి అని, ఈ సంస్కృతి పరిరక్షణకు ప్రస్తుత ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నదని కొనియాడారు. సీతక్క మాట్లాడుతూ 'ఆదివాసీ సంస్కృతి ప్రత్యేకమైనది, ప్రాచీనమైనది, శాస్త్రీయ మైనదని, ఒకప్పుడు ధనికులు చీదరించుకున్న ఆదివాసీ సంస్కృతే ఇప్పుడు శాస్త్రీయమైనదని, ఆరోగ్యకరమైనదని పాటిస్తున్నారు. ఉదాహరణగా ఇప్ప పువ్వులను తీసుకుంటే%ూ% ఇప్ప పువ్వు, కాయల నుంచి ఎన్నో రకాల ఆహార పదార్థాలు, నూనెలు, చివరికి కల్లును కూడా ఆదివాసీలు తయారు చేసుకుంటారు.కాబట్టి ఇప్ప పువ్వుల చెట్టు వంటి ఎన్నో రకాల చెట్లను ఆదివాసీలు కొట్టక అటవీ సంరక్షణ చేస్తుంటారు. ఇలాంటి ఆదివాసీ జీవనమే నాగరిక ప్రజలకు కూడా ఆదర్శం, ఆచరణీయం' అన్నారు. వేడుకలలో భాగంగా రాష్ట్రంలోని ప్రధాన తెగలకు చెందిన ఆదివాసీ కళాకారులు తమ ఆటపాటలతో అతిథులను ఆహ్వానం పలికారు. అనంతరం అతిథులు సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద, కుమ్రం భీమ్, రాంజీ గోండ్ విగ్రహాల వద్ద పూజలు చేశారు. ఆ తరువాత ఆదివాసీ భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆదివాసీ ఉత్పత్తులు, హస్తకళలను తిలకించి కొన్ని కళాఖండాలను కొనుగోలు చేశారు.కార్యక్రమాలలో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులు, ఆటగాళ్లు, కుటీర పరిశ్రమల బృందాలను అతిథులు సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జాటోత్ రాంచందర్ నాయక్, డాక్టర్ మురళీ నాయక్ భూక్యా (మహబూబాబాద్), బెల్లయ్య నాయక్, ట్రైకార్ ఛైర్మన్, డా ఎ.శరత్, గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కె. సీతాలక్ష్మి, సెక్రటరీ, గురుకులం, ఇతర ఉన్నతాధికారులు, ప్రభుత్వ ప్రతినిధులు, కుల పెద్దలు, మేడారం జాతర పూజార్ల సంఘం అధ్యక్షులు దిద్దబోయిన జగ్గారావు బృందం తదితరులు పాల్గొన్నారు. అతిథులకు ఆదివాసీ వంటకాలతో విందు భోజనం ఏర్పాటు చేశారు.

## వక్ఫ్ జెపిసిలో నలుగురు తెలుగు ఎంపిలు

**- హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్‌కు చోటు**

**తెలంగాణవీణ/న్యూఢిల్లీ,ఆగస్టు 09:** వక్ఫ్ సవరణ చట్టం బిల్లుపై 21 మంది లోక్‌సభ, 10 మంది రాజ్యసభ ఎంపీలతో సంయుక్త పార్లమెంటరీ కమిటీ జేపీసీని నియమించారు. ఇందులో నలుగురు తెలుగు ఎంపీలకు అవకాశం లభించింది. ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ(హైదరాబాద్), భాజపా ఎంపీ డీకే అరుణ (మహబూబ్‌నగర్), తెదేపా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు(నరసరావుపేట), వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి(రాజ్యసభ) సభ్యులుగా ఉంటారు. వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు తెచ్చే దిశగా రూపొందించిన సవరణ బిల్లుపై కేంద్ర ప్రభుత్వం కాస్త వెనక్కి తగ్గిన సంగతి తెలిసిందే. గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఈ బిల్లుపై విపక్షాల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పరిశీలనకు పంపించనున్నట్లు కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు.

# సుంకిశాల పాపం బిఆర్ఎస్ ప్రభుత్వానిదే

**- సంఘటన చిన్నదే.. నష్టం తక్కువే**

**- ఆందోళన వద్దు.. కాంట్రాక్టరే భరిస్తారు**

**- ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**- కాంగ్రెస్ సర్కారుపై విమర్శలు సరికాదు: గుత్తా**



**తెలంగాణవీణ/నల్లగొండ,ఆగస్టు 09:** బీఆర్ఎస్ హయాంలోనే సుంకిశాల పంప్ హౌజ్ పనులు జరిగాయని భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కూలిపోయిన రిటైనింగ్ వాల్‌ను శుక్రవారం మంత్రులు పరిశీలించారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో కలిసి ఉత్తమ్ సుంకిశాల పంప్ హౌజ్ ను సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటన సోషల్ మీడియా ద్వారానే ప్రభుత్వానికి తెలిసింది.. వెంటనే ప్రభుత్వం స్పందించిందన్నారు. వాటర్ వర్క్స్ అధికారులు విచారణ చేస్తున్నారని చెప్పారు. సీఎం రేవంత్ అమెరికా నుంచి తిరిగి వచ్చిన తరువాత వారితో చర్చించి తీసుకోవాల్సిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో దక్షిణ తెలంగాణ నిర్లక్ష్యానికి గురైందన్నారు. సుంకిశాల ఘటనపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జరిగిన ఘటన చిన్నదేనని, నష్టం కూడా తక్కువేనని, దానిని కాంట్రాక్టరే భరిస్తారని ఉత్తమ్ చెప్పారు. ప్రజలకు, ప్రభుత్వానికి ఎలాంటి నష్టం లేదని మంత్రి పేర్కొన్నారు. నిర్మాణం పూర్తి కావడానికి ఒకటి, రెండు నెలలు ఆలస్యం అవుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఎస్ఎల్బీసీని తాము పూర్తి చేస్తామని చెప్పారు. డిండి ఎత్తిపోతల పనులు కూడా పూర్తి చేస్తామన్నారు. బీఆర్ఎస్ ఎందుకు తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. సుంకిశాల ప్రాజెక్టు కూలడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతే కారణం అని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. సుంకిశాలలో నిర్మించిన ప్రాజెక్టు కూలిన ప్రాంతాన్ని పరిశీలించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించిందన్నారు. ప్రాజెక్టు కూలిన ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తామ న్నారు. జరిగిన నష్టాన్ని నిర్మాణ సంస్థే భరిస్తుందన్నారు. ఘటనపై విచారం వ్యక్తం చేస్తున్నామని.. అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ పనులు పూర్తి చేయాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. సుంకిశాల పంప్ హౌస్ ను ఎందుకు ప్రారంభించారో కేసీఆర్, కేటీఆర్ కే తెలియాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. జంట నగరాలకు తాగునీరు అందించేందుకు సుంకిశాల అవసరం లేదని అన్నారు. ఇది కేసీఆర్ మానస పుత్రికనో లేక కేటీఆర్ మానస పుత్రికనో అర్థం కావడం లేదని విమర్శించారు. కేటీఆర్ రాజకీయ విమర్శలు చేయడం సరికాదని.. కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు చేయడం సరికాదని గుత్తా పేర్కొన్నారు. గోదావరి నదిపై ప్రాజెక్టుల నిర్మాణం జరిగినంత వేగంగా కృష్ణా నది ప్రాజెక్టుల పనులు జరగడం లేదని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.

## సైబర్ మోసం

**తెలంగాణవీణ/హైదరాబాద్, ఆగస్టు 09:** 'మీ ఫోన్ నంబర్‌తో ఢిల్లీకి డ్రగ్ సరఫరా అవుతున్నాయి.. మిమ్మల్ని విచారించాలి.. అందుకు ఆర్బీఐ అకౌంట్‌కు మీ ఖాతాలోని డబ్బులన్నీ బదిలీ చేయాలి' అంటూ 80 ఏండ్ల వృద్ధురాలిని బెదిరించిన సైబర్ నేరగాళ్లు.. లక్షలు కాజేశారు. పోలీస్ కమిషనర్‌నంటూ.. బాధితు రాలికి ఫోన్ చేసిన ఆగంతకులు.. 'ఢిల్లీకి సరఫరా అవుతున్న పార్సిల్‌పై మీ ఫోన్ నంబర్ ఉంది. దోషులను గుర్తుపడుతాం'. అంటూ నమ్మించి.. రూ. 22 లక్షలను తమ ఖాతాల్లోకి బదిలీ చేసుకున్నారు. **భయపెట్టి..** దావూద్ ఇబ్రహీం గ్యాంగ్‌తో మీకు సంబంధాలున్నాయి.. మీపై అరెస్ట్ వారెంట్ జారీ అయ్యింది'..అంటూ ఓ ప్రభుత్వ ఉద్యోగం చేసే 60 ఏండ్ల వ్యక్తిని భయాందోళనకు గురిచేసి..దోచేశారు సైబర్‌నేరగాళు ..బ్యాంకుఖాతాలు ఫ్రీజ్ చేస్తామం'టూ.. బెదిరించారు.

# తెలంగాణ..ఇకపై ఫ్యూచర్ స్టేట్

(మొదటి పేజీ తరువాయి)

అందరూ త్వరగా గుర్తుంచుకునేలా ట్యాగ్‌లైన్ సూచించారు. ఇకపై తెలంగాణను తెలంగాణ..దిఫ్యూచర్ స్టేట్ గా పిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో నాల్గో నగరంలో నిర్మిస్తున్నామని ఇందులో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో లాంటి ప్రాజెక్టులతో తెలంగాణ రాష్ట్రం భవిష్యత్ పూర్తిగా మారనుందన్న ఆయన...అందుకే దీన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా నామకరణం చేశామన్నారు. మెట్రోసిటీగా ఎదిగిన హైదరాబాద్‌ను మరింత విస్తరిస్తున్నామని...కొత్తగా మరో మహానగరమే నిర్మిస్తున్నామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి....పెట్టుబడులు పెట్టేందుకు తరలిరావాని కోరారు. అమెరికాలో ఏ నగరానికి ఆనగరం ప్రత్యేకమేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమెరికా పర్యటనలో వివిధ రాష్ట్రాలకు వెళ్లినప్పుడు ప్రతి రాష్ట్రానికి దాని గుర్తింపు తెలియజేసేలా ఓ సరికొత్త ట్యాగ్‌లైన్ ఉండడాన్ని సీఎం రేవంత్ గమనించారు. అవుటాఫ్ మెనీ.. వన్ అనేది న్యూయార్క్ నినాదం కాగా... టెక్సాస్‌ను లోన్ స్టార్ స్టేట్ అని పిలుస్తారని తెలుసుకున్నారు. అలాగే కాలిఫోర్నియాకు యురేకా అనే ట్యాగ్‌లైన్ ఉండడాన్ని గమనించారు. ఇదంతా ఎందుకు అని అక్కడి వారిని సంప్రదించగా....ఇదే తమ బ్రాండ్ నినాదమని చెప్పారు. ప్రజలకు బాగా గుర్తుండిపోవాలన్నా...నిత్యం తమలో స్ఫూర్తి నింపేలా ఆయా రాష్ట్రాలకు ట్యాగ్‌లైన్ల్ పెట్టుకుంటారని తెలిసింది. అక్కడి ప్రజలకు ఎక్కువ ఆ రాష్ట్రం పేరు కన్నా...ట్యాగ్‌లైన్లే గుర్తుంటాయని చెప్పారు. దీంతో అప్పటికప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి ఓ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ...ది ఫ్యూచర్ స్టేట్ అంటూ నామకరణం చేశారు.ఇకపై రాష్ట్రాన్ని అందరూ ఇలాగే పిలవాలని పిలుపునిచ్చారు. ఫ్యూచర్ స్టేట్‌లో పెట్టుబడులు పెడితే మీ ఫ్యూచర్‌కు ఢోకా ఉండదని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. రానున్నది అంతా ఏఐ టెక్నాలజీ కావడంతో సీఎం రేవంత్‌రెడ్డి బృందం ఆ తరహా పరిశ్రమలను హైదరాబాద్ తీసుకొచ్చేందుకు శతవిధాల ప్రయత్నాలు చేస్తోంది. ఐటీ పరిశ్రమలకు హైదరాబాద్ స్వర్గధామమని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం సైతం పెట్టుబడులకు అనుకూలమైన విధానాలను అనుసరిస్తుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనికార్న్ కంపెనీల వ్యవస్థాపకులు హైదరాబాద్ వచ్చి అక్కడి పరిస్థితులను చూసి పెట్టుబడులు పెట్టాలని కోరారు. ప్రభుత్వం తరఫున అన్ని అనుమతులు, సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి శీధర్‌బాబు హామీ ఇచ్చారు. ప్రపంచ టెక్ పరిశ్రమలకు తెలంగాణలో అనుకూలమైన వాతావరణం ఉందన్నారు.

# మోడీ ఫొటోను డీపీగా పెట్టుకోండి..

**- కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు**



**తెలంగాణవీణ/హైదరాబాద్,ఆగస్టు 09:** హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో ఈనెల 15న ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేసి దేశ భక్తిని చాటి చెప్పాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు.అందులో భాగంగా శనివారం నుంచి పంద్రాగస్టు వరకు ప్రతి ఒక్కరూ ప్రధాని మోడీ, దేశభక్తుల ఫొటోలను వాట్సప్ డీపీలుగా పెట్టుకోవాలని సూచించారు. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ఢిల్లీలో ఉన్న బండి సంజయ్ శుక్రవారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ శ్రేణులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలింగ్ బూత్ కమిటీ మొదలు రాష్ట్రస్థాయి నాయకుడి వరకు పార్టీ జెండాలను పక్కనపెట్టి దేశభక్తిని ప్రజల్లో పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా లక్ష్యమన్నారు. పోలింగ్ బూత్ అధ్యక్షులు తప్పనిసరిగా తమ పోలింగ్ బూత్ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి జాతీయ జెండా కొనేలా చేసి పంద్రాగస్టు రోజు ఆయా ఇండ్లపై ఎగరేసేలా అవగాహన కల్పించాలని సూచించారు.అందులో భాగంగా ప్రతి బీజేపీ కార్యకర్త కనీసం 50 మందికి తగ్గకుండా ఫోన్లు చేయడంతోపాటు జాతీయ జెండా ఎగరేయాలని కోరుతూ వంద మందికి సందేశాలు పంపాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నెలకొల్పిన జాతీయ నేతల విగ్రహాలను శుద్ధి చేయాలని సూచించారు. దేశభక్తిని పెంపొందించడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహించాలని, అందులో భాగంగా ఈనెల 12న ఉదయం 10 గంటలకు కరీంనగర్ లో నిర్వహించే తిరంగ యాత్రలో తాను పాల్గొంటానని తెలిపారు. మరోవైపు పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో 80 శాతానికి పైగా ఓట్లు పోలైన పోలింగ్ బూత్ ల ఎంపిక పూర్తయ్యిందని, పంద్రాగస్టు తరువాత ఆయా పోలింగ్ బూత్ కమిటీలను సన్మానించడంతోపాటు నగదు ప్రోత్సాహకాలు అందిస్తామని బండి సంజయ్ స్పష్టంచేశారు. **నేడు హైదరాబాద్ కు 'బీఎస్‌కే'...** పార్లమెంట్ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడిన నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ శనివారం తెలంగాణకు రానున్నారు. శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పార్టీ రాష్ట్ర కార్యాలయానికి విచ్చేసి కార్యకర్తలు, నాయకులకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం ఇతర కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆదివారం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో పలు కార్యక్రమాలకు హాజరవడంతోపాటు వివిధ అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు.

# ఆగష్టు 15లోపు రెండు లక్షల రుణమాఫీ

**- వైరా సభ ద్వారా రైతులకు రుణవిముక్తి ప్రకటన**

**- రైతులతో ఆనాడు భారీ బహిరంగ సభ**

**- ఇందిరమ్మ రాజ్యంతో రైతుల్లో ఆనందం**

**- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి**



**తెలంగాణవీణ/ఖమ్మం,ఆగస్టు 09:** రెండు లక్షల వరకు ఆగష్టు 15లోపు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో నిబద్ధతతో పని చేస్తున్నామన్నారు. ఆగస్ట్ 15లోపు రుణాలు వైరాలో భారీ రైతు బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున పాల్గొంటారన్నారు. వైరా నుంచి ఆగష్టు 15న రాష్ట్రంలో రైతులకు రుణ విముక్తి చేస్తామని స్పష్టం చేశారు. రైతుల రుణమాఫీ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చాలెంజ్ చేశారని.... కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టడం కోసం వైరా సభలో రైతులు పండుగ లాగా పాల్గొని మన రైతాంగ సోదరులు మంచి సందేశం ఇచ్చేలా సభ జరుపుతామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత 2 లక్షల రైతుల రుణ మాఫీ చేస్తాం అని హామీ ఇచ్చామని.. చేసి చూపిస్తున్నామని తెలిపారు. జూలై 15 న జీవో ఇచ్చామని.. 18 జూలైన ఒక లక్ష రూపాయల రుషమాఫీ 6,983 కోట్లు విడుదల చేశామని తెలిపారు. రెండవ సారీ రూ.6190.02 కోట్లతో జూలై మాసంలో మళ్ళీ విడుదల చేశామన్నారు. లక్షన్నర వరకు రుణం ఉన్న వాళ్ళందరికి నేరుగా 12289 కోట్లు 16.29 లక్షల కుటుంబాలకు నిధులు విడుదల చేశామని తెలిపారు. ఃూష్ట్ర బ్జడెట్‌లో రుణ మాఫీ ఒక్కటే కాదు... రైతు భీమాకి సంబంధించి ఒక వెయ్యి , 500 కోట్లు రైతుల తరుపున ప్రభుత్వం కడుతుందన్నారు. క్రాప్ట్ ఇన్సూరెన్స్ కూడా చేస్తున్నామన్నారు. రైతులు కట్టాల్సిన రూ.1,350 కోట్లు కడుతున్నామని వెల్లడించారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.72 వేల కోట్లు కేటాయించామన్నారు. పండే ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఉద్యానవన పంటలు, డ్రిప్, సింప్లన్‌కు ఆధునీకరణకు నిధులు మంజూరు చేశామన్నారు. రూ.1,450 కోట్లతో పూర్తి చేసే రాజీవ్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను రీ డిజైన్ చేసి సీతారామ పేరు పెట్టి కేసీఆర్ ప్రభుత్వం రూ.23 వేల కోట్లుకు పెంచి దోపిడీ చేసిందని ఆరోపించారు. ఆనాటి నుంచి కాంగ్రెస్ ఖండిస్తూ వస్తోందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రుల సమక్షంలో రివ్యూ చేశామన్నారు. తక్కువ ఖర్చుతో నీళ్ళు పారించే విధానంతో అతి తక్కువ ఖర్చుతో కేవలం రూ.75 కోట్లతో లక్షన్నర ఎకరాలు పండించేలా సీతారామ ప్రాజెక్ట్ లింకు కెనాల్‌తో పనులు చేశామన్నారు. ఎన్ఎస్‌పీ లింకు , వైరా కెనాల్‌కు లింకు కలపటమే రేపటి కార్యక్రమమని... ఇదీ మా నిబద్ధతకు తార్కాణం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ఆదివాసీల కలను నిజం చేసిన ఘనత కేసీఆర్‌దే

**- 10 శాతం రిజర్వేషన్లు అమలు చేశాం**

**- మాజీ మంత్రి హరీశ్‌రావు**

**తెలంగాణవీణ/హైదరాబాద్, ఆగస్టు 09:** ఆదివాసీ గిరిజనుల కలను సాకారం చేసిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. గిరిజన బిడ్డల దశాబ్దాల డిమాండ్లను నెరవేర్చారని తెలిపారు. 'ప్రపంచ ఆదివాసీ దినోత్సవం' సందర్భంగా ఆయన ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. 'విధ్వంసపు దారుల నుంచి వికసిత తోవలు. మోడువారిన బతుకుల్లో మోదుగు పూల పరిమళాలు' అ ని ఆదివాసీ గిరిజనుల కోసం కే సీఆర్ సర్కార్ చేసిన ప్రయత్నాలను అభివర్ణించారు. 'మావ నాటే మావ రాజ్%ూ% మా తం డాలో మా రాజ్యం' అనే ప్రజాస్వామిక ఆకాంక్షను సాకారం చేస్తూ 3146 గూడేలను, తండాలను పంచాయతీలుగా చేశారని గుర్తు చేశారు. విద్య, ఉద్యోగ రంగాల్లో గిరిజనుల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచేందుకు 10 శాతం రిజర్వేషన్లను అ మలు చేస్తూ దేశానికే రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపారని, 'జల్..జంగల్.. జమీన్' నిజం చేసిన ఘనత కేసీఆర్‌దేనని ఉదహరించారు.



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్ఠిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## జయబచ్చన్‌కు మళ్లీ కోపం వచ్చింది

**- జయా అమితాబ్ బచ్చన్‌గా పిలవడంపై అభ్యంతరం**

**- రాజ్యసభ ఛైర్మన్ తీరుకు నిరసనగా వాకౌట్**

**తెలంగాణవీణ/న్యూఢిల్లీ,ఆగస్టు 09:** రాజ్యసభ ఎంపీ, సమాజ్‌వాదీ పార్టీ నాయకురాలు జయా బచ్చన్ మరోమారు కోపానికి వచ్చారు. తన పేరును పదేపదే జయా అమితాబ్ బచ్చన్‌గా పిలవడంపై అభ్యంతరం తెలిపారు. మహిళలకు సొంతంగా పేర్లు ఉండవా అంటూ ప్రశ్నించారు. ఆమెకు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ మద్దతుగా నిలిచారు. మరోసారి జయా బచ్చన్ పేరును జయా అమితాబ్ బచ్చన్‌గా రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ సంబోధించడంపై ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. దీనిపై దన్‌ఖడ్ ఆగ్రహం వ్యక్తంచేస్తూ..నాకు పాఠాలు చెప్పొద్దు అని తీవ్రంగా స్పందించారు. దాంతో ఛైర్మన్ క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేయడంతో సభలో గందరగోళ వాతావరణం ఏర్పడింది. ఛైర్మన్ వైఖరిని నిరసిస్తూ విపక్షాలు వాకౌట్ చేశాయి. దీనిపై జయ మీడియాతో మాట్లాడారు.ఆయన పట్టించుకోవాలని నేను అడగడం లేదు. ఐదోసారి నేను రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నా. నాకు తెలీదా ఏం మాట్లాడాలో..? ఇలాంటి ప్రవర్తన గతంలో ఎన్నడూ చూడలేదు. దీనిపై క్షమాపణలు చెప్పాలి‘ అని ఆమె డిమాండ్ చేశారు. ఆ సమయంలో ఆమె వెంట సోనియా గాంధీ కూడా ఉన్నారు.ఇటీవల రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణసింగ్.. జయా అమితాబ్ బచ్చన్ మాట్లాడాలంటూ ఆహ్వానించారు. దీనిపై జయాబచ్చన్ అభ్యంతరం వ్యక్తంచేశారు. 'జయా బచ్చన్ అంటే సరిపోతుంది' అంటూ పేర్కొన్నారు. 'రికార్డుల్లో మీ పూర్తి పేరు ఇలానే ఉంది' అంటూ చెప్పగా.. 'మహిళలకు స్వతహాగా గుర్తింపు లేదా' అంటూ ఆ రోజు ఒకింత అసహనం వ్యక్తం చేశారు.

## అంటువ్యాధులతో అప్రమత్తం


**తెలంగాణవీణ/భద్రాచలం,ఆగస్టు 09:** వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలుతున్నాయని వాటి బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్యాధికారి ప్రజలు, విద్యార్థులకు సూచించారు. పట్టణంలో వరదనీటితో బురదమయంగా మారింది. వ్యాధులు, వారికి అందుతున్న వైద్య వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రజలకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోగాలు ప్రబలే కాలం అయినందున అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. అన్నపురెడ్డిపల్లిలోని కస్తూర్బా, గిరిజన బాలికల వసతిగృహాలను డీఎంహెచ్ఓ పరిశీలించి, విద్యార్థులకు పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

## ప్రజల భద్రత, రక్షణకు అధిక ప్రాధాన్యం

**- బంగ్లాదేశ్ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లో నిఘా**

**- తెలంగాణ డీజీపీ జితేందర్**

**తెలంగాణవీణ/హైదరాబాద్,ఆగస్టు 09:** ప్రజల భద్రత, రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ డీజీపీ జితేందర్ అన్నారు. రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో, డేటా సెక్యూరిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'హ్యాకథాన్–2024' కార్యక్రమాన్ని డీజీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ‘ప్రస్తుతం డిజిటల్ సైబర్ సెక్యూరిటీ ప్రధానమైనదిగా మారింది. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటైనప్పటి నుంచి చాలా కేసులను ఛేదించాం. సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలకు తిరిగి నగదు చెల్లింపులు చేశాం. గత ఏడాదిలో సైబర్ క్రైమ్ వల్ల డబ్బు కోల్పోయిన బాధితులకు రూ.150 కోట్లను సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా తిరిగి అందజేశాం. ఈ హ్యాకథాన్‌లో దేశ విదేశాల నుంచి సుమారు 10వేల మంది పాల్గొనడం సంతోషంగా ఉంది. భవిష్యత్‌లోనూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తాం‘ అని డీజీపీ చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, ఇతర అధికారులు పాల్గొన్నారు. బంగ్లాదేశ్‌లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో హైదరాబాద్‌లో నిఘా పెట్టామని తెలంగాణ డీజీపీ జితేందర్ తెలిపారు. నగరానికి అక్రమంగా వస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. నగరంలోని బంగ్లాదేశీయులపై నిఘా ఉంచామని.. కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికల ప్రకారం చర్యలు చేపడతామన్నారు. ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కొనేందుదుకు తెలంగాణ పోలీసు శాఖ సిద్ధంగా ఉందని డీజీపీ చెప్పారు.



# నగరంలో డిజిటల్ సర్వే

**- చాపకింది నీరులా వివరాల సేకరణ**

**- సమగ్రతకోసమే అంటున్న ఆమ్రపాలి**

**- అయినా ప్రజల్లో తొలగని అనుమానాలు**



**తెలంగాణవీణ/హైదరాబాద్,ఆగస్టు 09:** హైదరాబాద్‌లో ఇప్పుడు ఇంటింటి సర్వే జరగబోతోంది. గతంలో టిఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇంటింటి సర్వే జరిపింది. దాని వల్ల ఒనగూరిన ప్రయోజనాలేంటో తెలియదు. దాని వివరాలు కూడా బయట పెట్టలేదు. తాజాగా నగరంలో కొత్తగా చేపట్టే సర్వే దేనికి ఉద్దేశించిందో కూడా చెప్పడం లేదు. అయితే డిజిటల నంబర్లు కేటాయిస్తామని అంటున్నా..ఆస్తి మదింపునకే అన్న విమర్శలు కూడా ఉన్నాయి. సర్వేపై ఎలాంటి అపోహలు అసవరం లేదని కమిషన్ ఆమ్రపాలి స్పష్టం చేశారు. జీఐఎస్ సర్వేతో ఇంటింటికీ ఓ డిజిటల్ అడ్రెస్ ఐడీ ఇస్తారని దాని ఆధారంగానే ఇకపై సేవలు అందుతాయని పేర్కొన్నారు. ఈ ఐడీని ప్రతి ఇంటికి అతికిస్తారని తెలిపారు. సర్టిఫికేట్లు ఇతర డాక్యుమెంట్లు ఈ ఐడీ ఆధారంగానే నేరుగా ఇంటికి వచ్చే వెసులుబాటు ఉందన్నారు. అత్యవసర సేవలు కూడా వేగంగా అందుకోవచ్చని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ సేవల్లో జరిగే అలసత్వాన్ని కట్టడి చేయొచ్చని అంటున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రజలకు మెరుగైనా సేవలు అందించేందుకు జీఐఎస్ సర్వే నిర్వహిస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రపాలి తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు సేవల్లో జవాబుదారీతనం పెంచేందుకు ఈ సర్వే ఉపయోపడుతుందని అన్నారు. సర్వే చేస్తున్నారని తెలిసి ప్రజల్లో ఉన్న భయాందోళనలు తొలగించే ప్రయత్నం చేశారు. సర్వే అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, యుటిలిటీస్ జియో ఫెన్సింగ్ అవుతాయన్నారు. సర్వే కోసం ఇంటికి వచ్చే సిబ్బంది వ్యక్తిగత సమాచారం అడగబోరని అమ్రపాలి అన్నారు. ఆధార్, పాన్ కార్డ్ వివరాలు తెలుసుకోరని పేర్కొన్నారు. సర్వే చేసే సిబ్బంది ఆ ప్రాంతంలో ఉన్న భవనాలు సొంత భవనాలా, ప్రభుత్వ భవనాలా, వాణిజ్య భవనాలా, అపార్టమెంటా, గ్రూప్ హౌసింగ్, లేకా ప్రార్థనా మందిరమా, ఖాళీ స్థలాలు ఎవరిది అనేది తెలుసుకో నున్నారు. భవనం లేదా ప్లాట్ ఫొటోలు. భవనానికి పేరుంటే పేరు, ఇంటిముందు రోడ్డు వెడల్పు, ప్లింత్ ఏరియా, ఎన్ని అంతస్తులు, ఎన్ని ఫ్లాట్స్, ఎన్ని లిఫ్టులు, పార్కింగ్ ఏరియా ఎంత, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్ల వివరాలు సేకరిస్తారని తెలుస్తోంది. ఈ సర్వే కాస్ట్ రూ. 22 కోట్లుగా చెప్పుకొచ్చారు. ఇప్పటి వరకు 158 కిలోమీటర్ల మేర డ్రోన్ సర్వే పూర్తయినట్టు తెలిపారు. 1,14,020 ఇళ్ల డిజిటలైజేషన్ జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం హైదర్ నగర్, మియాపూర్, చందానగర్, కేపీహెచ్ బీకాలనీ, ఉప్పల్, హయత్‌నగర్‌లో సర్వే నడుస్తోందన్నారు. విద్యుత్, నల్లా బిల్లులు ఇవ్వాల వద్దా అనేది ఎవరి వ్యక్తిగత నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికే చాలా రాష్ట్రాలు, నగరాల్లో ఈ సర్వే చేపట్టారని తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఇలాంటి సర్వే విజయవంతంగా పూర్తి అయిందన్నారు. జీఐఎస్ సర్వే ఇప్పటి వరకు హైదరాబాద్‌లో జరగలేదని అలా జరిగితే స్టార్టప్ కంపెనీలు వచ్చేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. శాటిలైట్, డ్రోన్, ఇంటింటి పర్యటనతో తీసుకున్న వివరాల ఆధారంగా జరిగే మ్యాపింగ్‌తో జరిగే ప్రయోజనాలు భవిష్యత్‌లో ప్రజలు తెలుసుకుంటారని అన్నారు. కబ్జా అనే మాట లేకుండా చేయొచ్చని తెలిపారు. చెత్త సేకరించే వాళ్లు తమ ఇంటికే కొన్నిసార్లు రావడం లేదని దాని వల్ల ఇబ్బంది పడుతున్నామని పలువురుఅన్నట్లు అమ్రపాలి ఉదాహరిస్తూ... ఇక ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు కూడా ఉన్నాయని... ఇకపై చెత్త సేకరించిన ఇంటి నెంబర్ ఫోన్లో అప్‌లోడ్ చేస్తే ఆ ఇంటి నుంచి చెత్త తీసుకున్నట్లు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ అవుతుందని తెలిపారు. అలా హైదరాబాద్‌లో ఎన్ని ఇళ్ల నుంచి చెత్త సేకరిస్తున్నారు. ఎంత సిబ్బంది కావాల్సి ఉంటుందనే తెలుస్తుందన్నారు. ఈ సర్వేపై ప్రజలు ఆందోళన చెందాల్సిన పని లేదని కేవలం భవనాల వివరాలు, పీటీఐఎన్ వివరాలు మాత్రమే తెలుసుకుంటారని పేర్కొన్నారు. అంతుకు మించిన వివరాలు అడగబోరని అన్నారు. ప్రజలు చెప్పే వివరాలు జీహెచ్ఎంసీకి మాత్రమే తెలుస్తాయని వేరే వ్యక్తులకు తెలిసే ఛాన్స్ లేదన్నారు. గోప్యత పాటిస్తామని వివరించారు. పొరపాటున తప్పుడు సమాచారం ఇచ్చినా తర్వాత సరిచేసుకునే వీలు కూడా ఇస్తామన్నారు. వివరాలు పట్టించుకోబోమని తెలిపారు.

# రాష్ట్రంలో ఆరాచక ..రెడ్ బుక్ పాలన

**- ఆధిపత్యం కోసం వ్యవస్థల భ్రష్టు - ఆధిపత్యం కోసమే దాడులకు తెగబడుతున్నారు - సీతారామపురంలో సుబ్బారాయుడు కుటుంబానికి పరామర్శ - హత్య కేసులో చంద్రబాబు, లోకేశ్‌లను చేర్చాలని జగన్ డిమాండ్**





**తెలంగాణవీణ/నంద్యాల,ఆగస్టు 09:** రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన కొనసాగుతోందని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏపీలో కూటమి ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రెడ్ బుక్ పాలన సాగిస్తున్నారు. ఊళ్లలో ఆధిపత్యం కోసం వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారు. రాళ్లు, రాడ్లు, కత్తులతో గ్రామంలో దాడులు చేస్తున్నారు. ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. రాష్ట్రంలో ఆరాచక పాలన జరుగుతుంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన కాదు.. రెడ్ బుక్ పాలన చేస్తున్నారని అన్నారు. ఏపీలో లా అండ్ ఆర్డర్ నాశనం చేస్తున్నారు. ఏపీలో జరుగుతున్న హత్యల్లో చంద్రబాబు, లోకేష్‌లను ముద్దాయిలుగా చేర్చాలన్నారు. కేవలం ఆధిపత్యం కోసమే దాడులకు తెగబడుతున్నారని వైఎస్ జగన్ ఆరోపించారు. కావాలనే భయానక వాతావరణం సృష్టిస్తున్నారని.. ఇదెక్కడి పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీతారామపురంలో హత్యకు గురైన సుబ్బారాయుడు కుటుంబ సభ్యులను వైఎస్ జగన్ పరామర్శించారు. ఈ క్రమంలో వారి కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం, వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ..'రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోంది. మారణహోమం సృష్టించే పాలన చేస్తున్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన అమలు చేస్తున్నారు. ఉళ్లలో ఆధిపత్యం కోసం వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ నాశనం చేస్తున్నారు. పోలింగ్ బూత్‌లో ఏజెంట్‌గా కూర్చున్నాడని చంపేశారు. పోలీసుల సమక్షంలోనే పెద్దసుబ్బారాయుడిని చంపేశారు. సుబ్బారాయుడి భార్యపై కూడా దాడి చేశారు. పోలీసుల ఎదుటే నిందితులు ఉన్నా ఎందుకు పట్టుకోలేదు?. నిందితులు పారిపోవడానికి పోలీసులు సహకరించారు. ఎవరి ప్రోద్భలంతో పోలీసులు నిందితులకు సహకరించారు. ప్రతీచోటా ఇలాంటి ఘటనలే జరుగుతున్నాయి. నిందితుల కాల్ డేటా చూస్తే ఎవరు చేయించారో తెలుస్తుంది. హత్య చేయించిన వారిని కూడా జైల్లో పెట్టాలి. హత్య జరిగిన తర్వాత గ్రామానికి అడిషనల్ ఫోర్స్ ఎందుకు పంపలేదు?. హత్య చేసిన వారిని ఎందుకు పట్టుకోలేదు. ఇంత జరుగుతున్నా అదనపు బలగాలు ఎందుకు రాలేదు?. తుపాకులు, కత్తులు, రాడ్లు, కర్రలతో దాడులు చేస్తున్నారు. చంద్రబాబు, నారా లోకేష్ అండదండలతో ఎస్ఐ సమక్షంలో నరికేశారు. టీడీపీ ఎమ్మెల్యేలు మీటింగ్స్ పెట్టి చంపండి అంటూ చెబుతున్నారు. ఈ హత్యల్లో చంద్రబాబు, లోకేష్‌లను కూడా ముద్దాయిలుగా చేర్చాలని అన్నారు. చంద్రబాబు మహిళలను మోసం చేశారు. ప్రతి విద్యార్థికి రూ. 15 వేలు ఇస్తానని చెప్పి చంద్రబాబు మోసం చేశారు. ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పారు. మన ప్రభుత్వమే ఉండి ఉంటే ఇప్పటికే అందరికి రైతు భరోసా అందేదని వైఎస్ జగన్ అన్నారు. నంద్యాల జిల్లా సీతారామాపురంలో మృతి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త సుబ్బారాయుడి కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లారు. పరామర్శ అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో అరాచక పాలన జరుగుతోందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అడుగుతారేమోనని సీఎం చంద్రబాబు భయానకం వాతావరణ కల్పిస్తున్నారంటూ జగన్ తనదైన శైలిలో ఆరోపణలు చేశారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇంటింటికి టీడీపీ వాళ్లను పంపించి అనేక హామీలు ఇస్తామని చెప్పించారని, కానీ అధికారంలోకి రాగానే మోసం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. జగన్ అధికారంలో ఉండుంటే ప్రతి రైతుకు సొమ్ము అందేదని, అందరికీ సంక్షేమ పథకాలు అందేవని పేర్కొన్నారు. గ్రామాల్లో ఆధిపత్యం కోసం దాడులు చేస్తూ లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టిస్తున్నారని, సీతారామాపురంలో సుబ్బరాయుడు కుటుంబ సభ్యులు పోలింగ్ బూత్‌లో ఏజెంటుగా కూర్చున్నాడని, అతడిని దారుణంగా హత్య చేశారని ఆరోపణలు చేశారు. ఈ ఘటనతో రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా అని అనుమానం కలుగుతోందని వ్యాఖ్యానించారు. నారపురెడ్డి అనే వ్యక్తి ఎస్పైకి ఫోన్ చేసినా పోలీసులు సకాలంలో స్పందించ లేదని, కొంతసేపటికి ఎస్పై ఊరికి వచ్చినా పైఅధికారులకు ఫోన్లు చేస్తూ ప్రేక్షక పాత్ర పోషించారని నిందలు వేశారు. నారపురెడ్డి అనే వ్యక్తి ఫోన్ చేసినా పోలీసులు అదనపు బలగాలను పంపలేదని అన్నారు. సుబ్బరాయుడుని హత్య చేసిన వారిని పోలీసులు వెంటనే ఎందుకు అరెస్టు చేయలేదని జగన్ ప్రశ్నించారు. నిందితుల కాల్ డేటా బయటకు తీస్తే అసలు వ్యక్తులు వెలుగులోకి వస్తారని, కేవలం మర్డర్ చేసిన వారిపైనే కాదు, హత్య చేయించిన వారిపై కూడా కేసులు నమోదు చేయాలని జగన్ డిమాండ్ చేశారు. సీతారామాపురంలో హత్యకు గురైన సుబ్బారాయుడు కుటుంబానికి అండగా ఉంటానని, నిందితులకు కఠిన శిక్ష పడేంత వరకు న్యాయ పోరాటం చేస్తానని అన్నారు. ఇక సుబ్బరాయుడు కుటుంబానికి ప్రాణ రక్షణ కల్పించాలని జగన్ డిమాండ్ చేశారు. ఇక శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి హత్యా రాజకీయాలను ప్రోత్సాహిస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. మండలానికి ఇద్దరిని చంపాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మీటింగ్‌లో చెప్పారని, ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోందని మాజీ సీఎం అన్నారు. బుడ్డా రాజశేఖర్ రెడ్డిపై పోలీసులు ఎందుకు కేసు నమోదు చేయ లేదని ఆయన ప్రశ్నించారు.

# మొక్కలు నాటిన కార్పొరేటర్



**తెలంగాణవీణ/మల్కాజిగిరి:** నేరేడ్‌మెట్ డివిజన్ లోని యాప్రాల్ రాక్ వ్యూ విల్లాస్ పార్క్ లో మల్కాజిగిరి డీసీ రాజు, కార్పొరేటర్ మీన ఉపేందర్ రెడ్డి తో కల్సి వన మహోత్సవం కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ మేనేజర్ మహేశ్వరి, నాగరాజు, నరేందర్, శ్యామ్, సుధీర్, ఉత్తమ్ రెడ్డి, మురళి మరియు ఇతర హార్టికల్చర్ సిబ్బంది, జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.


# మధ్యప్రదేశ్‌లోని అవదేశ్ ప్రతాప్ సింగ్ యూనివర్సిటీ సెమినార్‌లో ప్రసంగించిన జ్ఞానేశ్వర్



**తెలంగాణ వీణ/ఓయూ:** మధ్యప్రదేశ్‌లోని అవదేశ్ ప్రతాప్ సింగ్( ఏపీఎస్) యూనివర్సిటీ లో (ఏఐయుసీ) అఖిల భారత విశ్వ విద్యాలయాల ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యములో జరుగుతున్న సెమినార్ లో ప్రసంగించేందుకు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఏఐయు ఈసిసౌత్ జోన్ కార్యదర్శి బియాని జ్ఞానేశ్వర్ వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన సెమినార్లో ఉన్నత విద్యారంగములో జరుగుతున్న మార్పులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయిస్తున్న నిధులు, నియామకాల పై ప్రసంగించారు.అదేవిధంగా శాస్త్రియ విద్యావ్యాప్తి లో తిరోగమాన చర్యలపై,యూజీసీ ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలు, విశ్వ విద్యాలయాల ఉద్యోగుల పాత్ర అనే అంశం పై ఏఐయుఈ సి సౌత్ జోన్ కార్యదర్శి బి. జ్ఞానేశ్వర్ మాట్లాడారు.

# ప్రజావాణికి భారీగా ప్రజల వినతులు

**- మొత్తం 502 దరఖాస్తులు అందినట్లు ప్రకటన**



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 09 :**మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 502 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 112, మైనారిటీ వెల్ఫేర్ కు సంబందించి 71, పౌరసరఫరాలశాఖకు సంబంధించి 69, పంచాయత్ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబందించి 42, మున్సిపల్ శాఖకు సంబంధించి 35 ఇతర శాఖలకు సంబంధించి 173 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



# నిజామాబాద్ జిల్లాలో 3.30 కేజీల గంజాయి పట్టివేత

**- నలుగురిపై కేసు నమోదు**

**తెలంగాణ వీణ/హైదరాబాద్:**శతకోటి ఉపాయాలకు అనంత కోటీ మార్గాలు అన్నట్లుగా గంజాయిపై దాడులు నిర్వహిస్తూ.. కట్టిడి చేస్తున్న కూడ ఎక్కడో ఒక దగ్గర గంజాయి అమ్మకాలు, రవాణను అక్రమార్కులు కొనసాగిస్తూనే ఉన్నారు. ఐనా పట్టువదులని విక్రమార్కుడి రీతిలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ పోలీసులు దాడులు నిర్వహిస్తు గంజాయిని పట్టుకుంటున్నారు. నిజామాబాద్ జిల్లాలో రెండు వేర్వేరు కేసుల్లో 3.30 కేజీల గంజాయిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే..నిజామాబాద్ జి ల్లా మోత్తాడ్ ఎక్సైజ్ పోలీస్ పరిధిలోని వెల్పూర్ వద్ద – ఒక యువకుడు 210 గ్రాముల గంజాయితో పట్టుబడ్డాడు. పట్టుబ డిని నిందితుడిని గంజాయి ఎక్కడి నుంచి తీసుక వచ్చావని అడిగితే ఆదిలాబాద్ జిల్లా భైంసా నుంచి ముజాయిద్‌ఖాన్ అనే వ్యక్తి దగ్గరి నుంచి తీసుక వచ్చినట్లు సమాచారం ఇచ్చాడు. ఈ సమాచారంతో ఎన్ఫోర్స్మెంట్ మెంట్ సీఐలు స్వప్న, వెంకటేష్‌లు సిబ్బంది కలిసి పట్టబడిన నిందితుడితో రెండు కిలోల గంజాయిని అర్డర్ చేశారు. బైంసా నుంచి ముజాయిద్‌ఖాన్ బైక్‌పై గంజాయిని తీసుకవచ్చాడు.



ఎన్ఫోర్స్మెంట్ మెంట్ పోలీసులను చూసి బైక్ పారి వేసి ఆడవిలోకి పారిపోయాడు. బైక్‌లో ఉన్న గంజాయిని తూకం వేయగా 2.10కిలో గంజాయిగా ఉంది. ఈ కేసులో ఇద్దరిపై కేసు నమోదు చేసిన ఒక నిందితుడు పారిపోవడంతోపాటు మిగిలిన రిశ్వంత్‌ను అరెస్టు చేశారు. నిజమాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోమరో కేసులో కిలో గంజాయిని ఎన్ఫోర్స్ మెంట్ పోలీసులు పట్టుకున్నారు. ముగ్గురిపై కేసు నమోదు చేశారు. నిందితుల నుంచి బైకులు, సేల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈరెండు గంజాయి కేసుల్లో సీఐలతోపాటు ఎస్సై నర్సింహచారీ, ఉత్తమ్, బోజన్న, రాంబచన్, ఆశన్న, హమీద్, విష్ణు, అవినాష్,



మంజుల,సుకన్యలు పాల్గన్నారు. రెండు కేసుల్లో గంజాయిని పట్టుకున్నసిబ్బంది డిప్యూటి కమిషనర్ సోమిరెడ్డి అభినందించారు.

# బంగ్లా హింసాకాండలో హిందువులు బలి పశువులు ..!


దేశ విభజన గాయాలు ఇంకా వెన్నాడుతూనే ఉన్నాయి. దేశం ముక్కలయినా..హిందువులకు రక్షణ లేకుండా పోయింది. తాజాగా బంగ్లాదేశ్ ఘటనలు తీవ్ర వేదనను మిగిల్చాయి. రిజర్వేషన్ల ఆందోళన కాస్తా హిందువుల ఊచకోతకు కారణమయ్యిందన్న వార్తలు ఆందోళ కలిగిస్తున్నాయి. అక్కడ జరిగిన హింసా కాండకు సంబంధించిన వీడియోలు గగుర్పొడిచే విధంగా ఉన్నాయి. పనిగ్గటుకుని, వెంటాడి హిందువులను ఊచకోతలకు గురి చేశారు. ఉరేశారు. కాళూచేతులు కట్టేసి క్రూరంగా హింసించి చంపిన వీడియోలు భయోత్పాతాన్ని కలిగిస్తున్నాయి.పాకిస్థాన్ ఏర్పడినప్పుడు సైతం ఇదే రకంగా అక్కడ ఉంటున్న హిందువు లను ఊచకోతకు గురిచేశారు. భారత్ నుంచి రైళ్లల్లో ప్రయాణికులు వెళితే పాక్ భూభాగం నుంచి వచ్చిన రైళ్ల్లోశవాల గుట్టలు వచ్చాయి. అఫ్ఘాన్‌లో కూడా ఇటీవల తాలిబన్ల వశం అయ్యాక హిందువులను ఊచకోతకు గురిచేశారు. బతుకు జీవుడా అంటూ ఎంతోమంది భారత్‌కు పారిపోయి వచ్చారు. భారత్‌లో ఏ చిన్న సంఘటన జరిగినా అరిచి గీపెట్టే ప్రతిపక్షాలు ఇప్పుడు బంగ్లాలో జరుగుతున్న ఊచకోతలపై నోరు మెదపడం లేదు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న వేళ ఈ ఘటనలపై చర్చించి, గట్టి హెచ్చరికలు చేయాల్సిన పాలకులు కూడా మిన్నకుండి పోయారు. ప్రపంచంలో ఎక్కడ ఏమి జరిగినా హిందువులు బలవుతున్నారు. నిజానికి ఇవాళ బంగ్లా ఇలా ఉందంటే దానికి భారత్ కారణం. ఆ దేశానికి స్వాతంత్ర్యం ఇప్పించిన ఘన భారత్‌ది. ఆనాడు ఎలాంటి స్వలాభాపేక్ష లేకుండా పోరాడి, బంగ్లాను విముక్తం చేసిన ఘనత భారత్‌ది. కానీ ఆ కృతజ్ఞత లేకుండా అక్కడి మెజార్టీ ప్రజలు మైనార్టీ హిందువులను ఊచకోతలకు గురి చేశారు. ఇళ్లను లూటీ చేశారు. ఆలయాలు ధ్వసం చేశారు. ఇది ఇప్పటికిప్పుడు జరిగింది కాదు. ఆదినుంచీ అక్కడ ఇదే జరుగుతోంది. ప్రజా ప్రభుత్వాన్ని కూల్చిన ఉగ్రమూకలు..హిందువులను ఊచకోతకు గురి చేస్తున్నా పట్టించుకోక పోవడం దారుణం. అక్కడి పాలకులు కూడా నోరు మెదపడం లేదు. తాజాగా ఈ ఘటనలపై హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ సోషల్ మీడియాలో స్పందన చూపారు. అక్కడి మైనార్టీలపై దాడులను ఖండించారు. విపక్ష నేత రాహుల్ సహా, అఖిలేశ్ యాదవ్ తదితర నేతలు నోరుమెదపడం లేదు. ప్రధాని మోడీ కూడా కనీసం పార్లమెంటులో ప్రకటన చేయడం లేదు. పారిపోయి వచ్చిన హసీనాకు మాత్రం ఆశ్రయం కల్పించారు. బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం పడిపోయిన తర్వాత చెలరేగిన హింసలో 232 మంది ప్రాణాలు కోల్పోయారనీ,జులై రెండోవారం నుంచి చూస్తే మొత్తం మృతుల సంఖ్య 560 ఉంటుందని మీడియా నివేదిక ఒకటి వెలువడింది. దోపిడీలు, లూటీలు జరగవచ్చనే ఆందోళనతో బంగ్లాదేశ్ వాసులకు కంటినిండా నిద్ర కరవయ్యింది. ఏటీఎంలలో, బ్యాంకుల్లో నగదు లభ్యం కావట్లేదు. బంగ్లాదేశ్‌లో హింసకు తెరపడాలని అమెరికా కాంగ్రెస్‌లో భారతీయ అమెరికన్ సభ్యులు– రో ఖన్నా, రాజా కృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు. కల్లోలిత దేశంలో హిందువులు సహా మైనారిటీలపై దాడుల్ని పలువురు ప్రముఖులు ఖండించారు. ఆ దేశంలో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సిద్ధమని అమెరికా ప్రకటించింది. నిజానికి అక్కడ హిందువుల ఊచకోతపై పార్లమెంటులో చర్చించాల్సిన అవసరం ఉంది. బంగ్లాకు కూడా గట్టి హెచ్చరికలను పంపాలి. బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై దాడుల్ని ఏఐఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ఖండించారు. ఆ ఘటనలు ఆందోళనకరమని 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఈ క్రమంలో అక్కడ శాంతి భద్రతల పునరుద్దరణకు తాత్కాలిక ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. నోబెల్ బహుమతి గ్రహీత ప్రొఫెసర్ మహ్మద్ యూనస్ నేతృత్వంలో 17మందితో బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. బంగ్లాదేశ్‌లో శాంతిని పునరుద్ధరించడం, వారాల తరబడి హింస కొనసాగిన నేపథ్యంలో తాజాగా ఎన్నికలకు సిద్ధమవడం ప్రస్తుతం యూనస్ ముందున్న కీలకమైన సవాళ్లు. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లపై తలెత్తిన ఆందోళనలు, నిరసనలతో షేక్ హసీనా ప్రభుత్వం పతనమైన మూడు రోజుల వ్యవధిలో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. రాజ్యాంగాన్ని పరిక్షిస్తానని, నిజాయితీగా తన విధులను నిర్వర్తిస్తానని యూనస్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. పౌరుల భద్రతకు హామీ కల్పించే ప్రభుత్వాన్ని అందిస్తామని అన్నారు. ఇదే సందర్భంలో మైనార్టీలకు భద్రతతో పాటు భరోసా కల్పించాల్సి ఉంది. భవిష్యత్ నిర్మాణంలో మహిళల పాత్ర ఎనలేనిదని యూనస్ నొక్కిచెప్పారు.తాత్కాలిక ప్రభుత్వ అధినేతగా ప్రమాణ స్వీకారం చేసిన యూనస్‌కు ప్రధాని మోడీ అభినందనలు తెలిపారు. త్వరలోనే బంగ్లాదేశ్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.అయితే ఇదే సందర్భం లో అక్కడ హిందువుల ఊచకోత గురించి ప్రస్తావించి ఉంటే బాగుండేది. నిజానికి మనదేశంలో నాయకులు ఎక్కడ హిందువులపై ఊచకోతలు జరిగినా స్పందించిన దాఖలాలు లేవు. ఇతరత్రా ఏమి జరిగినా చిర్రున లేస్తారు. మనదేశంలో ఒకప్పుడు భాగమైన తూర్పు బెంగాల్ ఇప్పుడు బంగ్లాదేశ్‌గా అవతరించింది. అది కూడా మన పుణ్యాననే. ఇలాంటి దేశంలో ఉన్న హిందువులను ఏరివేయడం అన్నది ఓ క్రమపద్దతిలో సాగుతోంది. తాజాగా అక్కడ జరిగిన హింసా ఘటనపై జగ్గీవాసుదేవ్ కూడా తీవ్రంగానే స్పందించారు. అక్కడి హిందువుల రక్షణకు చర్యలు తీసుకోవా లని కోరారు. అయినా ప్రభుత్వంలో చలనం కానరాలేదు. నిజంగా ఇది దురదృష్టం. ఇప్పటికైనా యూనస్ ప్రభుత్వంపై భారత్ ఒత్తిడి తేవాలి.

# శ్రీరాంసాగర్‌లో ఏటేటా ఇసుక మేటలు

**- నీటి నిల్వ సామర్థ్యం క్రమేపి తగ్గుదల**

**- నిపుణుల నివేదికను పట్టించుకోని నాటి బిఆర్ఎస్**

**తెలంగాణవీణ/నిజామాబాద్,ఆగస్టు 09:** శ్రీరాంసాగర్‌లో ఏటేటా వరదల కారణంగా ఇసుక మేటలు పెరుగు తున్నాయని, పూడిక కారణంగా నిల్వ సామర్థ్యం తగ్గుతోందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. మొన్నటి వేసవిలో చుక్కనీరు లేకుండా ఎండిపోయింది. అప్పుడే పూడికను గుర్తించి చర్యలు తీసుకుని ఉంటే బాగుండేది. ఈ పూడిక సమస్యలపై నిపుణులు నివేదించినా, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా సమస్యకు పరిష్కారం దక్కడం లేదు. గతంలో చెరువుల్లో పూడిక తీసామని చెప్పకున్న నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఇలాంటి సీరియస్ సమస్యలపై స్పందించి తగిన చర్యలు తీసుకోలేకపోయింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి దశాబ్దం పూర్తయినా ఇప్పటికీ చర్యలను చేపట్టక పోవడం గమనార్హం. రైతులకు 1983లో ప్రాజెక్టు అందు బాటులోకి వచ్చిన సమయంలో 112 టీఎంసీలు ఉన్న నీటి నిల్వ సామర్థ్యం.. 2010 వచ్చే వరకు 90 టీఎంసీలకు పడి పోయింది. వరదనీటి ద్వారా మట్టి, ఇసుక వచ్చి చేరడం వల్ల ఎస్సారెస్పీ సామర్థ్యం మరింత తగ్గిందని ఇంజనీరింగ్ నిపుణులు అంచనా వేశారు. అంతేకాకుండా ఉమ్మడి రాష్ట్రం హయాంలో 2014లో రాష్ట్ర ఇంజనీరింగ్ పరిశోధన సంస్థ అధికారులు ఎస్సారెస్పీలో 15 రోజుల పాటు సర్వే చేశారు. పోచంపాడు నుంచి బాబ్లీ వరకు పడవలలో ప్రాజెక్టు అంతా తిరుగుతూ హైడ్రోపోనిక్స్ విధానంలో సర్వే నిర్వహించారు. ప్రాజెక్టులోని అన్ని ప్రాంతాలు తిరిగి వివరాలు సేకరించారు. పూర్తి నివేదికను ప్రభుత్వానికి అందించారు. రాష్ట్ర ఇంజనీరింగ్ పరిశోధన సంస్థ వారు నిర్వహించిన సర్వే ప్రకారం ప్రస్తుతం ప్రాజెక్టులో 80.10 టీఎంసీల నీళ్లే నిలువ ఉంటున్నాయని గతంలోనే ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీనిని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ నివేదిక ప్రకారం గెజిట్ విడుదల చేయాలని ఇంజనీరింగ్ నిపుణులు నివేదికలో కోరారు. కాగా, అప్పుడే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడటంతో ఈ నివేదికను పట్టించుకోలేదు. ఇప్పటికీ అమలు చేయలేదు. వారి సర్వే ప్రకారం ప్రతీ సంవత్సరం భారీగా మట్టి, ఇసుక వచ్చి చేరుతోంది. దీని వల్ల ప్రతి యేటా ఒక టీఎంసీ వరకు సామర్థ్యం తగ్గుతోందని వారు అంచనా వేశారు. ఇలాగే ఇసుక, మట్టి కొన్నేళ్ల పాటు వస్తే నీటి నిల్వ సామర్థ్యం భారీగా తగ్గుతుందని వారు స్పష్టం చేశారు. ఇది ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టు రైతుల పంటపొలాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని నివేదికలో పేర్కొన్నారు. ఈ మట్టి, ఇసుక రాకను మొదటనే అరికట్టాలని వారి నివేదిక ద్వారా కోరారు. ప్రాజెక్టు ఎగువన గోదావరిలో వనాలు పెంచాలని, చిన్న, చిన్న చెక్‌డ్యాంలను నిర్మించాలని వారు సూచించారు. గోదావరి నదిలో చెట్లను పెంచుతే ఇసుక, మట్టి ప్రాజెక్టు వరకు రాకుండా ఆగుతుందని వారి నివేదికలో సూచించారు. ఇప్పటి వరకు మాత్రం ప్రభుత్వం ఆ నివేదికను పట్టించు కోలేదు. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్య వివరాలను మార్చలేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టును గోదావరి పై 112 టీఎంసీల సామర్థ్యంలో నిర్మించారు. ఈ ప్రాజెక్టును 1983లో జాతికి అంకితం చేశారు. అప్పటి నుంచి ప్రాజెక్టు ద్వారా ఆయకట్టుకు సాగునీటిని అందిస్తున్నారు. ప్రాజెక్టు ప్రారంభించినప్పటి నుంచి ఏడు సార్లు మినహా, మిగతా అన్ని సార్లు గేట్లను ఎత్తి వరద నీటినిను గోదావరి నదిలోకి వదిలారు. ప్రతియేడు ప్రాజెక్టుకు భారీగానే వరద వస్తుంది. గోదావరి, మంజీరా, హరిదా నదులతో పాటు వాగుల ద్వారా ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు నుంచి కాకతీయ, లక్ష్మి, సరస్వతీ కాలువల ద్వారా ఆయకట్టుకు సాగు నీరు అందిస్తున్నారు. ప్రాజెక్టుపై ఆధారపడి గుత్ప, అలీసాగర్‌తో పాటు ఇతర ఎత్తిపోతల పథకాలకు కూడా సాగునీరు అందిస్తున్నారు. ప్రాజెక్టును నిర్మించిన సమయంలో నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని ఆయకట్టుకు సాగునీరు అందించాలని నిర్ణయించారు. సాగునీటి కాలువల నిర్మాణం చేపట్టారు. ఇప్పటికీ 90 టీఎంసీల నీళ్లు ఉన్నట్లే నివేదికలు ఇస్తున్నారు. వరద ద్వారా వచ్చే మట్టి, ఇసుక నియంత్రణకు చర్యలు తీసు కోలేదు.





# మీర్పేట్ హెచ్‌బి కాలనీలో ఉచిత వైద్య శిబిరం

**- ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి**





**తెలంగాణ వీణ/మీర్పేట్, ఆగస్టు 9:** గురువారం నాడు మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ వార్డు కార్యాలయంలో కేర్ హాస్పిటల్ ముషీరాబాద్ వారి సౌజన్యంతో ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఆరోగ్య శిబిరంలో బీపీ, షుగర్, కంటి పరీక్ష, థైరాయిడ్, డెంటల్ చెకప్, ఈసీజీ తదితర పరీక్షలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడే విధంగా వైద్య శిబిరం నిర్వహించడం చాలా అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజర్ నాగరాజ్, శివాజీ, డాక్టర్ సాయి, డాక్టర్ గీతిక మరియు సిబ్బంది, ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ నుండి సత్యనారాయణ మరియు స్థానిక నాయకులు మధు ముదిరాజ్, గుమ్మడి జంపాల్ రెడ్డి, నవీన్ గౌడ్, అంజయ్య, జైపాల్, పూస రమేష్, శివ, అర్జున్, అంజి, గడియారం రామకృష్ణ, దుర్గారెడ్డి, బాలయ్య గౌడ్, చారి, రమేష్, కుమార్, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబిర్ చెరువు వద్ద మొక్కలు నాటిన ఎమ్మెల్యే గాంధీ

**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు వద్ద నిర్వహించిన, వనమహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, డిప్యూటీ కమీషనర్ కృష్ణయ్య, అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ వాత్సవ్ , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మమతా , మరియు ఇతర జిహెచ్ఎంసి ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటి, చెరువు లో దోమల లార్వా నిర్మూలన కై ఎమ్ ఎల్ ఓ ఆయిల్ బాల్స్ ను వేసి, దోమల నివారణ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు. అధికారులు ప్రాజెక్ట్ ఆఫీసర్ ఇంద్రసేనా, ఏఈ లు



రాజీవ్, విశ్వం,ఎస్ ఆర్ పి సత్యనారాయణ, హార్టికల్చర్ దాసు, ఎంటమాలజీ సూపర్వైజర్ నరసింహ, వర్క్ ఇన్స్పెక్టర్ రతన్ నాయక్ కమ్యూనిటీ ఆర్గనైజర్ ముస్తఫా,అర్ పి లు లతా, జ్యోతి,



ఎలేంద్ర, రేణుక, సుబ్బా లక్ష్మి, దుర్గా, ఎస్ ఎఫ్ ఏ వెంకట్రావు మరియు హైదర్ నగర్ డివిజన్ ప్రజలు, కాలనీ వాసులు, నాయకులు నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

---

# ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలి

**- గోసంగిలను ఎస్సీ ఏ గ్రూపులో చేర్చాలి**

**తెలంగాణా వీణ/హైదారాబాద్:** స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఉపకులాలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో వీరికి అన్యాయం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చెయ్యాలని ఎస్సి వర్గీకరణలో నిష్పాక్షపాతంగా సమానత్వాన్ని పాటించాలని గతంలో జస్టిస్ రామచంద్రరాజు కమిషన్ చేసిన తప్పిదం వలన వర్గీకరణలో గోసంగిలు తీవ్ర అన్యాయానికి గురయ్యారని ఇప్పుడైనా సమగ్ర విచారణ కులాల సర్వే చేసి జనాభా దామాషా ప్రకారమే రిజర్వేషన్ కల్పించాలని, అంతేకాకుండా రిజర్వేషన్ శాతాన్ని 15% నుండి 20%శాతనికి పెంచాలని గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాజేష్ కోరారు. సానుకూలంగా స్పందించిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



వర్గీకరణపై ప్రభుత్వం ఒక కమిటీ ఏర్పాటు చేసి అన్ని కులాల స్థితిగతులపై అధ్యయనం చేస్తుందని ఆ తర్వాతే వర్గీకరణపై స్పష్టమైన నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఉన్న గోసంగిల స్థితిగతులు తనకు తెలుసని తప్పకుండ ఎస్సి -ఏ గ్రూపులో చేర్చడానికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నిరగొండ బుచ్చన్న, గోసంగి సంఘం ప్రతినిధులు గంధం బుద్ధిరాజు, గంధం పరశురాం, దాసరి పెంటన్న, జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్, ప్రధానకార్యదర్శి సతీష్,పస్తం స్వాతి, గణిశెట్టి సంజీవ్, రేవల్లి సాయిలు పాల్గొన్నారు.

---

# అసంపూర్తి రోడ్డు తమకు వద్దు అంటూ నాచారం డివిజన్ కార్తికేయ నగర్ వాసులు నిరసన..





**తెలంగాణ వీణ/నాచారం:** అసంపూర్తి రోడ్డు తమకు వద్దు అంటూ నాచారం డివిజన్ కార్తికేయ నగర్ వాసులు నిరసన వ్యక్తం చేశారు. కార్తికేయ నగర్ కాలని లో రోడ్డు నెంబర్ 9, 10 లలో సీసీ రోడ్డు పనులు చేపట్టారు. అయితే తమ 10వ వీధిలో సగం రోడ్డు మాత్రమే వేస్తామని రోడ్డు తవ్వడం తో అసంపూర్తి రోడ్డు తమకు వద్దని కాలని వాసులు రోడ్డు పనులను ఆపివేశారు. రోడ్డు మంచిగా ఉన్న వీధిలో సీసీ రోడ్డు వేశారని, వర్షాకాలంలో నీరు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్న తమ వీధిలో సగం రోడ్డు వేయడం పై కాలని వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ వీధిలో పూర్తి రోడ్డు మంజూరు చేసిన సగం రోడ్డే వేస్తమనడం పై ఆంతర్యం ఏంటని కాలని వాసులు ప్రశ్నిస్తున్నారు. వర్షం నీరు ఇండ్లలోకి చేరి ఇబ్బందులు పడుతున్నా తమకు.. అసంపూర్తి రోడ్డు తో ఇంకా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి పూర్తి రోడ్డు వేసి తమ సమస్యకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తమ వీధిలో పూర్తి రోడ్డు వేయకపోతే రోడ్డు పనులు అడ్డుకుంటామని హెచ్చరించారు.

# పాదచారులకు దారి ఎక్కడ...?

**- లాలాపేట్ కమాన్‌లో వాహనదారులకు తప్పని తిప్పలు**

**- పట్టించుకోని సికింద్రాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారులు**

**తెలంగాణ వీణ/లాలాపేట్:** సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణ, నిర్లక్ష్యం కారణంగా లాలాపేటలో పాదాచారులు, వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుంది. తార్నాక డివిజన్ పరిధిలోని లాలా పేట్ లో వ్యాపార కార్యకలాపాలు ఫుట్ పాత్ తో పాటు రోడ్డుపై వరకు విస్తరిస్తున్నాయి. ప్రధానంగా లాలాపేట ప్రధాన రహదారిలో భూతద్దం పెట్టి చూసినా పుట్పాత్ కానరాదు. ఇక ఓల్ట్ లాలాపేట కమాన్ వీధిలో బట్టల దుకాణాదారులు ఇష్టానుసారంగా రోడ్డుపై వరకు బెంచీలు వేసి వస్త్ర వ్యాపారాలను కొనసాగిస్తు రాకపోకలకు ఇబ్బంది కల్గిస్తున్నారు. దీంతో పాదచారులు వెళ్లడానికి పుట్పాత్ లేక నడిరోడ్డుపై వెళుతూ ప్రమాదాల భారిన పడుతున్నారు. సాయంత్రం వేళలలో ఈ మార్గంలో ట్రాఫిక్ పూర్తిగా రద్దీగా ఉంటుంది. దీంతో స్థానికులు సైతం ఇంట్లో నుంచి బయటకు వెళ్లే పరిస్థితి లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పుట్పాత్లను, రోడ్లపైకి వచ్చిన వ్యాపారాలను క్లియర్ చేయాలనీ లాలాపేట వాసులు కోరుతున్నారు.




# మీర్ పేట స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని పరిశీలించిన: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**తెలంగాణ వీణ/మీర్‌పేట, ఆగస్టు 9:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ వార్డు కార్యాలయంలో డివిజన్ ప్రజలకు మొక్కలు పంచడం మరియు ఫస్ట్ ఫేజ్ వద్ద పెద్ద నాలలో వ్యర్థాల తొలగింపు కార్యక్రమాన్ని పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. కాప్రా సర్కిల్ డిసి ముకుంద రెడ్డి, ఈఈ హరిలాల్, డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, నాయకులు మధు ముదిరాజ్, గుమ్మడి జంపాల్ రెడ్డి, నవీన్ గౌడ్, అంజయ్య, జైపాల్, పూస రమేష్, శివ, అర్జున్, అంజి, గడియారం రామకృష్ణ, దుర్గారెడ్డి, బాలయ్య గౌడ్, చారి, రమేష్, కుమార్, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం -పచ్చదనం కార్యాక్రమంలో పాల్గొన్న మేయర్ అజయ్ యాదవ్




**తెలంగాణ వీణ/మేడిపల్లి, ఆగస్టు 9:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వున్నా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన స్వచ్ఛదనం -పచ్చదనం కార్యాక్రమంలో పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్. డీప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారి ఇంట్లో ఏసిపి దాడులు

**- 2,93.లక్షల నగదు స్వాధీనం**

**తెలంగాణ వీణ/హైదారాబాద్:** నిజామాబాద్ రెవెన్యూ అధికారి నరేందర్ ఇంట్లో శుక్రవారం తెల్లవారు జామున ఏ సి బి అధికారులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో 2.93.లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు.బ్యాంకులో 1కోటి 50లక్షల విలువ గల బంగారు ఆభరణాలు. మరో 2కోట్ల ఆస్తుల పెపర్ల తో పాటు అధికా టవర్స్ నుఏ సి బి అధికారులు స్వాదీనం చేసుకున్నారు.మొత్తం కలిసి 6.7లక్షలు గుర్తించామని నరేందర్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు వివరించారు.

# నాగదేవత ఆలయంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు

**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** నాగుల చవితి సందర్భంగా శుక్రవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని వెంకటాద్రి నగర్ నాగదేవత ఆలయంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతోపాటు బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్, జి ఎన్ వి సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, వైనాల ప్రవీణ్, ఫరీద్,సయ్యద్ మబ్బు,కొండ గౌడ్,నాగేష్ గౌడ్,నరేందర్ గౌడ్,శోభ,ప్రభవతి, సుజాత,సిరిగిరి రాజు,శంకర్, పంజా శ్రీనివాస్ యాదవ్,వినోద్ యాదవ్,బాల్ రాజ్ యాదవ్,ఆగమయ్య,తదితరులు పాల్గొన్నారు.



# సైదాపూర్ గ్రామంలో స్వచ్ఛధనం పచ్చధనం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య..

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛధనం పచ్చధనం కార్యక్రమంలో శుక్రవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరభద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ముందుగా వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. గ్రామం పారిశుధ్యం పట్ల చిత్తశుద్ధితో ఉండి పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలన్నారు.గ్రామంలో సాగు తాగు నీరు సరఫరా కోసం ట్యాంకులను ఏర్పాటు చేయడం క్లోరినేషన్ చేపట్టడం



జరిగిందని,సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని దోమల నివారణ పట్ల కృషి చేయాలని కోరారు. ఈ



కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

# ఆత్మకూరులో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుక్రవారం రోజు పర్యటించారు.ఈ సందర్భంగా ఆత్మకూరు మండలం రాయపల్లి గ్రామంలో గౌడ సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఆ తర్వాత ఆత్మకూరు మండల



కేంద్రంలో నాయి బ్రాహ్మణ సంఘ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన అదేవిధంగా వాటర్ ప్లాంట్ ని ప్రారంభించారు.అనంతరం ఖప్రాయపల్లి గ్రామంలో శివాలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్నారు.ఆ తర్వాత సారగండ్ల గూడెం గ్రామంలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన



చేశారు.ఆయా గ్రామల్లో స్వచ్ఛధనం,పచ్చధనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు,పారిశుధ్యపనులు గ్రామంలో సక్రమంగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు ,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో ఘనంగా నాగుల పంచమి

**- నాగుల పుట్టలో పాలు పోసి మహిళలు ప్రత్యేక పూజలు..**





**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**నాగుల పంచమి పురస్కరించు కొని యాదగిరిగుట్ట గుండ్లపల్లి సమీపంలో పాము పుట్టల వద్ద మహిళలు పెద్ద ఎత్తున బారులు తీరి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. తొలి శ్రావణ శుక్రవారం నాగుల పంచమి ఒకే రోజూ రావడంతో ఈ రోజు ప్రత్యేకం అని తెలిపారు.నాగుల పంచమి రోజు పుట్టలో పాలు పోసి,నాగుల దేవునికి నైవేద్యం పెట్టారు.ఆడపడుచులు వాయినాలు ఇచ్చి కున్నారు. పూజలు చేస్తే అంతా మంచి జరుగుతుందని మహిళలు పేర్కొన్నారు. కొండ పైకి వెళ్లే దారిలో నాగదేవత నాగుల పుట్ట, పాత గుడ్లపల్లి లో నాగుల పుట్ట లో పలు పోసి మహిళలు ప్రత్యేక పూజలు చేసి మంచి జరగాలని నాగ దేవత ను వేడుకున్నారు.

## పోచమ్మ తల్లి విగ్రహం నాభిశిల ప్రతిష్ట మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం రామలింగంపల్లి గ్రామంలో శుక్రవారం రోజు పోచమ్మ తల్లి విగ్రహం,నాభిశిల ప్రతిష్ట మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేసిన బీర్ల ఐలయ్య ని గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.ఆలయ అర్చకులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి స్వామివారి ఆశీర్వాదం అందజేశారు.ఆలయ నిర్వాహకులు శాలువాతో సన్మానించారూ. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కర్బుజ కాయ మీద అద్భుత నాగుల పంచమి చిత్రం

**- చిత్రించి భక్తిని చాటుకున్న రామకోటి రామరాజు**



**తెలంగాణ వీణ/సిద్దిపేట్ జిల్లా:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ హిందువుల పవిత్రమైన నాగుల పంచమి పురస్కరించుకొని వినూతనంగా కర్బుజ కాయ మీద శివలింగం, త్రిశూలం, నాగ దేవత చిత్రాలను అత్య అద్భుతంగా చిత్రించి శుక్రవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి భక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఉదయమే భక్తి శ్రద్దలతో గుడికి వెళ్లి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించు కుంటారు. శ్రావణమాసం అంతా కూడ భక్తులు భగవన్నామ స్మరణలో గడుపుతారన్నారు. గత సంవత్సరం అవాలతో చిత్రించానన్నాడు.

## మెరిట్ విద్యార్థులకు సన్మాన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం ప్రభుత్వ పాఠశాలలలో మండల స్థాయిలో పదవ తరగతి మెరిట్ విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.మండల స్థాయిలో పదవ తరగతి విద్యార్థులకు సన్మానం చేసి మెమొంటో అందజేసి సన్మానించారు.విద్యార్థుల నృత్యాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## గాంధీ పార్క్‌లో మొక్కలు నాటిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**తెలంగాణవీణ/మల్కాజిగిరి:** యూత్ కాంగ్రెస్ ఫార్మేషన్ డే సందర్భంగా మల్కాజ్గిరి గాంధీ పార్క్ లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొని మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు .అనంతరం పార్క్ లో మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,సతిష్ కుమార్,పిట్ల శ్రీనివాస్,యూత్ అధ్యక్షుడు జీడీ చరణ్ జిత్ గౌడ్,సంతోష్ రాందాస్, డివిజన్ అధ్యక్షులు జీడీ సంపత్ గౌడ్,ఉమేష్ సింగ్,వినోద్ యాదవ్,పంజా శ్రీనివాస్ యాదవ్,వైనాల ప్రవీణ్,ఫరీద్,సయ్యద్ మబ్బు,కొండ గౌడ్,నాగేష్ గౌడ్,నరేందర్ గౌడ్,సత్యమూర్తి,బ్రమ్మయ్య, శోభ,ప్రభవతి, సుజాత,సిరిగిరి రాజు,రఘు యాదవ్,మోహన్ రెడ్డి,సందీప్ గౌడ్,సనాది శంకర్,సురేష్ సింగ్,గోపాల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



G9 TV తెలుగు
తెలంగాణ వీణ
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL



## సెమీ ఫైనల్‌లో భారత రెజ్లర్ ఓటమి..

పారిస్ ఒలింపిక్స్‌లో భారత రెజ్లర్ అమన్ సెహ్రావత్ ఓడిపోయాడు. పురుషుల 57 కేజీల ఫ్రీస్టైల్ విభాగంలో జపాన్‌కు చెందిన టాప్ సీడ్ రీ హిగుచితో చేతిలో ఓటమి పాలయ్యారు.

# ఐపీఎల్‌లో రీఎంట్రీ ఇవ్వనున్న రాహుల్ ద్రవిడ్..

టీమిండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ కోచ్ పదవి నుంచి వైదొలిగినప్పటి నుంచి ఇప్పటి వరకు అతనికి కొత్త ఉద్యోగం రాలేదు. ద్రవిడ్ కోచింగ్‌లో టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్‌లో టీమిండియా దక్షిణాఫ్రికాను ఓడించింది. ఇటువంటి పరిస్థితిలో, ఇప్పుడు క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం, రాహుల్ ద్రవిడ్ రాజస్థాన్ రాయల్స్ కోచ్ కావచ్చు అని తెలుస్తోంది. శ్రీలంక దిగ్గజ క్రికెటర్ కుమార సంగక్కర స్థానంలో భారత మాజీ క్రికెటర్ ఇక్కడ చోటు దక్కించుకున్నాడు. సంగక్కర ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌లో తన బాధ్యతలను వదులుకోవాల్సిన అవకాశం ఉన్నందున ఇది జరుగుతుంది.ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు ఇక్కడ కుమార సంగక్కరకు ప్రధాన కోచ్ బాధ్యతను ఇవ్వవచ్చు. గత నెలలో, జట్టు కోచ్ మాథ్యూ వేడ్ ఈ పదవిని విడిచిపెట్టాడు. ఇటువంటి పరిస్థితిలో, ఇప్పుడు ఈ పోస్ట్ పూర్తిగా ఖాళీగా ఉంది. సంగక్కర ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ క్రికెట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు.**రాజస్థాన్ రాయల్స్‌లో ద్రవిడ్ చేరే ఛాన్స్..** టీమిండియా కోచ్ పదవి నుంచి ద్రవిడ్ వైదొలిగిన వెంటనే.. చాలా ఫ్రాంచైజీలు అతనిని



అనుసరించాయి. కానీ, ద్రవిడ్ ఇంకా ఎవరికీ ఓకే చెప్పలేదు. ద్రావిడ్ స్థానంలో కేకేఆర్ మాజీ మెంటార్ గౌతమ్ గంభీర్ భారత జట్టులోకి వచ్చాడు. ద్రవిడ్ అంతకుముందు 2014లో రాజస్థాన్ రాయల్స్‌కు మెంటార్‌గా పనిచేశాడు. ఇటువంటి పరిస్థితిలో ద్రవిడ్ పూర్తి సమయం కోచింగ్‌గా జట్టులో చేరడం ఇదే మొదటిసారి. అయితే, ఇంగ్లండ్ క్రికెట్ జట్టు కోచ్ పదవిని చేపట్టబోతున్నారా అని కుమార సంగక్కరను ప్రశ్నించగా.. దీనిపై అతను ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ పాత్రపై సంతోషంగా ఉన్నానని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం నా పేరు ట్రెండింగ్‌లో ఉందని నాకు తెలుసు అని సంగక్కర తెలిపాడు. అయితే, ఇప్పటి వరకు దీనిపై ఎలాంటి అధికారిక సమాచారం రాలేదు. ఇంగ్లండ్ క్రికెట్ టీమ్‌కి కోచ్‌గా ఉండటం గౌరవంగా ఉంది. కానీ, నేను కాకుండా ఇంకా చాలా మంది పెద్ద పేర్లు ఉన్నాయి. ప్రస్తుతం నేను సంతోషంగా ఉన్నాను. రాజస్థాన్ రాయల్స్‌తో నా అనుభవం అద్భుతమైనది. గత 4 సంవత్సరాలుగా నేను చాలా ఆనందిస్తున్నాను అంటూ తెలిపాడు.



## ప్రపంచంలో ఆ ఐదుగురే అత్యుత్తమ బౌలర్లు..!

ఇంగ్లండ్ లెగ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ ప్రపంచంలో తాను మెచ్చిన ఐదుగురు అత్యుత్తమ బౌలర్ల జాబితాను ప్రకటించాడు. ఈ జాబితాలో రషీద్ టీమిండియా పేసు గుర్రం జస్ప్రీత్ బుమ్రా అగ్రస్థానాన్ని ఇచ్చాడు. ఆతర్వాత ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్, న్యూజిలాండ్ లెఫ్ట్ ఆర్మ్ సీమర్ ట్రెంట్ బౌల్ట్, ఆసీస్ స్పీడ్ గన్ మిచెల్ స్టార్క్, పాకిస్తాన్ స్పీడ్‌స్టర్ షాహిన్ అఫ్రిదికి చోటిచ్చాడు. ఆదిల్ ప్రపంచంలో నంబర్ వన్ బ్యాటర్‌గా టీమిండియా స్టార్ విరాట్ కోహ్లిని ఎంపిక చేశాడు.కాగా, ఆదిల్ రషీద్ ఎంపిక చేసిన బౌలర్లలో మిచెల్ స్టార్క్ అందరి కంటే ఎక్కువ అంతర్జాతీయ వికెట్లు కలిగి ఉన్నాడు. స్టార్క్ తన కెరీర్‌లో ఇప్పటివరకు 673 వికెట్లు పడగొట్టాడు. స్టార్క్ తర్వాత అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా ట్రెంట్ బౌల్ట్ ఉన్నాడు. బౌల్ట్ ఇప్పటిదాకా 611 వికెట్లు పడగొట్టాడు.వీరిద్దరి తర్వాతి స్థానంలో బుమ్రా ఉన్నాడు. బుమ్రా తన కెరీర్‌లో ఇప్పటివరకు 397 వికెట్లు పడగొట్టాడు. బుమ్రా తర్వాతి స్థానంలో షాహిన్ అఫ్రిది ఉన్నాడు. అఫ్రిది ఖాతాలో 313 వికెట్లు ఉన్నాయి. ఆదిల్ ఎంపిక చేసిన అత్యుత్తమ బౌలర్ల జాబితాలో చివరి స్థానంలో జోఫ్రా ఆర్చర్ ఉన్నాడు. ఆర్చర్ అంతర్జాతీయ కెరీర్‌లో ఇప్పటివరకు 115 వికెట్లు మాత్రమే పడగొట్టాడు.

## తాను అభిమానించే టాలీవుడ్ హీరో ఎవరో వెల్లడించిన డేవిడ్ వార్నర్..!!



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు తన 29వ సినిమా కోసం రెడీ అవుతున్నాడు. ఎస్ఎస్ రాజమౌళి దర్శకుడు. కేఎల్ నారాయణ నిర్మాత. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్ కింద ఈ సినిమాను రూపుదిద్దుకోనుంది.విజయేంద్ర ప్రసాద్ కథను సమకూర్చారు. ఇప్పటికే స్టోరీ లాక్ అయింది.ఈ మూవీ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ– ప్రొడక్షన్ వర్క్ కొనసాగుతున్నాయి. పాన్ వరల్డ్ అడ్వెంచర్ మూవీ ఇది. 80 శాతం మేర షూటింగ్ అమెజాన్ అడవుల్లో తెరకెక్కించబోతున్నట్లు యూనిట్ ఇదివరకే వెల్లడించింది కూడా. ఈ ఏడాది చివర్లో ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుంది.ఈ సినిమా కోసం మహేష్ బాబు స్పెషల్‌గా ట్రెయినింగ్ అవుతున్నారు. తన లుక్‌ను పూర్తిగా మార్చుకుంటోన్నాడు. ఎప్పుడూ లేనివిధంగా గడ్డం, పెరిగిన జుట్టుతో మహేష్ బాబు లుక్ ఫ్యాన్స్‌ను కేక పుట్టిస్తోంది. ఇప్పటివరకు మహేష్ బాబు తప్ప మిగిలిన నటీనటులు ఎవరనేది ఇంకా ఫైనల్ కాలేదు.ఆర్ఆర్ఆర్ తరువాత రాజమౌళి దర్శకత్వం వహిస్తోన్న సినిమా కావడం, మహేష్ కాంబోలో రాబోతోండటం దీనిపై హైప్ క్రియేట్ అయింది. ప్రతిష్ఠాత్మకంగా దీన్ని తెరకెక్కించడానికి రాజమౌళి ప్రిపేర్ అవుతున్నారు. నెవర్ బిఫోర్ అనే విధంగా సినిమా ఉండోబోతోన్నట్లు రాజమౌళి, విజయేంద్ర ప్రసాద్ పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు.ఇవ్వాళ ఆయన బర్త్‌డే. 49వ సంవత్సరంలో అడుగుపెట్టాడు. అయినప్పటికీ.. ఏ మాత్రం ఆయన ఛరిష్మా చెక్కుచెదరలేదు. పైగా మరింత గ్లామరస్‌గా తయారవుతున్నాడు. పుట్టినరోజు సందర్భంగా మురారి రీ రిలీజ్ ఏ స్థాయిలో రచ్చ చేసిందో ప్రత్యేకించి చెప్పుకోనక్కర్లేదు. థియేటర్లల్లో ఫ్యాన్స్ పండగ చేసుకున్నారు. బర్త్‌డే సందర్భంగా ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్ మహేష్ బాబుకు విషెస్ చెప్పాడు. జిమ్‌లో ఆయన వర్కవుట్ చేస్తోన్న ఓ ఫొటోను తన అఫీషియల్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు. హ్యాపీ బర్త్‌డే లెజెండ్ అనే కామెంట్స్ యాడ్ చేశాడు. దీనిపై వందల సంఖ్యలో రిప్లైలు పోస్ట్ అయ్యాయి.



## మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు.. లంక క్రికెటర్‌పై ఐసీసీ నిషేధం..

శ్రీలంక స్పిన్నర్ ప్రవీణ్ జయవిక్రమ అవినీతి నిరోధక కోడ్‌ను ఉల్లంఘించారని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఆరోపించింది.అంతర్జాతీయ క్రికెట్, 2021 లంక ప్రీమియర్ లీగ్‌తో సహా మూడు వేర్వేరు కోడ్‌లను ఉల్లంఘించినట్లు 25 ఏళ్ల జయవిక్రమపై %×జజ% అభియోగాలు మోపింది.తాజాగా శ్రీలంకలో టీమిండియా పర్యటన ముగిసింది. ఈ పర్యటనలో ఇరు జట్ల మధ్య 3 టీ20లు, 3 వన్డేల సిరీస్ జరిగింది. టీ20 సిరీస్‌ను టీమిండియా కైవసం చేసుకోగా, వన్డే సిరీస్‌లో 27 ఏళ్ల తర్వాత భారత్‌ను ఓడించి శ్రీలంక చారిత్రాత్మక ఫీట్ సాధించింది.అయితే, ఈ సంతోషకరమైన తరుణంలో శ్రీలంక జట్టుకు ఓ షాకింగ్ న్యూస్ వచ్చింది. ఒక జట్టు ఆటగాడు మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు ఎదుర్కొన్నాడు. ఇప్పుడు ఆ ఆరోపణలపై స్పందించడానికి ఆటగాడికి అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సమయం ఇచ్చింది.శ్రీలంక స్పిన్నర్ ప్రవీణ్ జయవిక్రమ అవినీతి నిరోధక నియమావళిని ఉల్లంఘించారని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఆరోపించింది. అంతర్జాతీయ క్రికెట్, 2021 లంక ప్రీమియర్ లీగ్‌తో సహా మూడు వేర్వేరు కోడ్‌లను ఉల్లంఘించినట్లు 25 ఏళ్ల జయవిక్రమపై %×జజ% అభియోగాలు మోపింది.ఆర్టికల్ 2.4.4, ఆర్టికల్ 2.4.7 ప్రకారం ప్రవీణ్ జయవిక్రమపై %×జజ% అభియోగాలు మోపింది. తనపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పేందుకు ప్రవీణ్ జయవిక్రమకు రెండు వారాల గడువు ఇచ్చారు. అంటే, ఆగస్టు 6 నుంచి ఆగస్టు 20లోగా జయవిక్రమ ఈ ఆరోపణలకు సమాధానం చెప్పాల్సి ఉంటుంది.వాస్తవానికి, 2021 లంక ప్రీమియర్ లీగ్ సమయంలో ఫిక్సింగ్ కోసం మరొక ఆటగాడిని సంప్రదించమని ప్రవీణ్ జయవిక్రమను కోరినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే, దీనిపై జయవిక్రమ అవినీతి నిరోధక శాఖకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. అంతే కాకుండా అవినీతి నిరోధక శాఖ విచారణను కూడా అడ్డుకోవడంతో ఐసీసీ ఈ చర్య తీసుకుంది.ప్రవీణ్ జయవిక్రమ శ్రీలంక తరపున మూడు ఫార్మాట్లలో ఆడాడు. ఇప్పటి వరకు 5 టెస్టులు, 5 వన్డేలు, 5 టీ20 ఇంటర్నేషనల్స్ ఆడాడు. టెస్టుల్లో 25, వన్డేల్లో 5, టీ20ల్లో 2 వికెట్లు తీశాడు. ప్రవీణ్ జయవిక్రమ భారత్‌తో 4 మ్యాచ్‌లు ఆడి 10 వికెట్లు పడగొట్టాడు.

## నీ అందాన్ని తట్టుకోలేకపోతున్నాం.. ఇంటికి వెళ్లిపో.. పరాగ్వే స్విమ్మర్‌కు విచిత్ర అనుభవం!

పారిస్ ఒలింపిక్స్‌లో పరాగ్వేకు చెందిన స్విమ్మర్ లువానా అలోన్సోకు విచిత్రమైన అనుభవం ఎదురైంది. తన అందమే ఆమెకు ఇబ్బందులు తెచ్చి పెట్టింది.ఒలింపిక్ వేడుకలు పూర్తి కాకుండానే స్వదేశానికి పయనం కావాల్సి వచ్చింది. 20 ఏళ్ల అలోన్సో తన అందంతో, తన ప్రవర్తనతో తోటీ క్రీడాకులకు అసౌకర్యం కలిగిస్తుండడంతో పరాగ్వే దేశ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఆమె స్వదేశానికి వెళ్లిపోక తప్పలేదు.అలోన్సో జులై 27న జరిగిన 100 మీటర్ల ఉమెన్స్ బటర్ ఫ్లై స్విమ్మింగ్ విభాగంలో పోటీ పడింది. 0.24 సెకెన్ల తేడాతో ఓటమి పాలై సెమీస్ చేరే అవకాశాన్ని కోల్పోయింది. అలోన్సో ఓటమి పాలైనప్పటికీ పారిస్ ఒలింపిక్ వేడుకలు ముగిసే ఆగస్టు 11వ తేదీ వరకు ఆమెను ఒలింపిక్ గ్రామంలోనే ఉంచాలని పరాగ్వే అధికారులు తొలుత భావించారు. దీంతో ఆమె ఇతర మ్యాచ్‌లను చూస్తూ అక్కడే ఉండిపోయింది. ఆ క్రమంలో ఆమె తన అందాల ప్రదర్శనతో సెంటరాఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. స్విమ్ సూట్‌లు ధరిస్తూ అందర్నీ ఆకర్షించింది. దీంతో ఆమెకు ఫ్యాన్ ఫాలోయింగ్ విపరీతంగా పెరిగిపోయింది.అలోన్సో అందాల ప్రదర్శన, ఆమె ప్రవర్తన తీరు పరాగ్వే బృందానికి చిరాకు తెప్పించింది. ఆమె క్రీడాకారుల దృష్టి మరల్చుతోందని అధికారులు భావించారు. దీంతో ఆమెను వెంటనే స్వదేశానికి పంపించేశారు. స్వదేశానికి చేరుకున్న అలోన్సో ఏకంగా తన స్విమ్మింగ్ కెరీర్‌కే రిటైర్మెంట్ ప్రకటించి అందరికీ షాకిచ్చింది. తనకు అండగా నిలిచిన వారికి ధన్యవాదాలు తెలిపింది.






## క్రికెటర్ సిరాజ్‌కు ఇంటి స్థలం కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

టీ20 ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన భారత జట్టు సభ్యుడు, పేసర్ మహ్మద్ సిరాజ్‌కు జూబ్లీహిల్స్‌లో 600 చదరపు గజాల ఇంటి స్థలం కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.హైదరాబాద్?కు చెందిన స్టార్ బౌలర్ సిరాజ్ కూడా ప్రపంచకప్?లో టీమిండియా సభ్యుడిగా ఉన్నారు. ఈ సందర్భంగా.. టైటిల్ గెలుకుని స్వదేశానికి వచ్చిన సిరాజ్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశాడు. ఆయనకు టీమిండియా జెర్సీని కూడా బహూకరించాడు. అంతర్జాతీయ క్రికెట్?లో భారత దేశానికి, మన తెలంగాణ రాష్ట్రానికి గొప్ప పేరు, గౌరవాన్ని తెచ్చిన క్రికెటర్ మహమ్మద్ సిరాజ్?ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ క్రమంలో.. మహ్మద్ సిరాజ్?కు ఇంటి స్థలం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు.. సిరాజ్ కు ఇంటి స్థలం కేటాయించింది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలం కేటాయిస్తూ జీవో జారీ చేసింది.టీమిండియాలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఆడుతున్న ఏకైక ఆటగాడు మహ్మద్ సిరాజ్..ప్రపంచకప్‌లో సిరాజ్ గ్రూప్ స్టేజ్ వరకు మాత్రమే తుది జట్టులో కొనసాగాడు. విండీస్ పిచెస్ స్పిన్‌కు అనుకూలంగా ఉండడంతో మనోడికి చోటు దక్కలేదు. దాయాది పాకిస్థాన్‌పై భారత్ విజయం సాధించడంలో సిరాజ్ కీలక పాత్ర పోషించాడు. మరోవైపు రెండు సార్లు వరల్ట్ బాక్సింగ్ ఛాంపియన్‌గా నిలిచిన తెలంగాణకు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్‌కు కూడా సీరాజ్‌తో పాటు ప్రభుత్వం ఉద్యోగం..నగదు ప్రోత్సాహకం ఇచ్చేందుకు ఇది వరకు జరిగిన మంత్రి మండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.




# ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబినేషన్

## - పూజా కార్యక్రమలతో ప్రారంభం




జూనియర్ ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్లో 'ఎన్టీఆర్31' శుక్రవారం పూజా కార్యక్రమాలతో మొదలైంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ ఇరు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. 'కేజీఎఫ్', 'సలార్' సినిమాలతో సక్సెస్ రేస్‌లో ఉన్న ప్రశాంత్ నీల్.. ఎన్టీఆర్‌తో సినిమాను ప్రకటించి చాలాకాలమైంది. తారక్ ఆర్ఆర్ఆర్, తదుపరి దేవర చిత్రాలతో బిజీగా ఉండటం, నీల్ సలార్ షూటింగ్‌తో బిజీగా ఉండటంతో సినిమా ప్రారంభం డిలే అయింది. వీరిద్దరి కాంబినేషన్ లో సినిమా కోసం అభిమానులు ఎంతో ఆతురతగా ఎదురు చూస్తున్నారు. 2026 జనవరి 9 ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందని చిత్ర బృందం తెలిపింది. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రశాంత్ నీల్ మాట్లాడుతూ 'ఈ చిత్రాన్ని అందరూ ఓ యాక్షన్ సినిమాలా భావిస్తారని నేను ముందే ఊహించాను. కానీ నేను నా జానర్‌లోకి వెళ్లాలనుకోవట్లేదు. నిజానికిది భిన్నమైన భావోద్వేగాలతో వైవిధ్యభరితంగా ఉండే చిత్రంగా ఉంటుంది. నాకిది చాలా కొత్త కథ' అని అన్నారు. 'ఎన్టీఆర్31' వర్కింగ్ టైటిల్‌తో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే పేరు ఖరారు చేసినట్లు వార్తలు వినిపించాయి. అయితే టైటిల్ ఏంటనేది ఇంకా వెల్లడించలేదు. ఈ చిత్రాన్ని కూడా ప్రశాంత రెండు భాగాలుగా తెరకెక్కిస్తారని టాక్ నడుస్తోంది.

# మొహమంతా రక్తంతో నటి అనసూయ

టాలీవుడ్ అనసూయ యాంకర్‌గా కెరీర్ మొదలెట్టి ఏకంగా స్టార్ నటిగా ఎదిగింది. పుష్ప, రంగస్థలం లాంటి సినిమాలతో ఎక్కడా లేని క్రేజ్‌ను సొంతం చేసుకుంది. ప్రస్తుతం పుష్ప-2లోనూ నటిస్తోన్న అనసూయ.. తాజాగా మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఆమె ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం సింబా. ఈ మూవీ ఇవాళ థియేటర్లలో సందడి చేస్తోంది. ఈ సందర్భంగా ఈ సినిమాకు సంబంధించిన స్టిల్స్‌ను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసింది. మురళీ మనోహర్ దర్శకత్వం వహించిన సింబాలో అనసూయ ప్రధాన పాత్రలో నటించింది. ఈ మూవీలో తన పాత్రకు సంబంధించిన ఫోటోలను తాజాగా ఇన్‌స్టాలో షేర్ చేసింది. మొహమంతా రక్తంతో తడిసి ఉన్న ఫోటోలు చూసి ఆడియన్స్ షాక్‌కు గురి అవుతున్నారు. అయితే ఈ పిక్స్ కేవలం సింబా చిత్రంలో స్టిల్స్ మాత్రమేనని.. సింబా ది ఫారెస్ట్ మ్యాన్ అంటూ క్యాప్షన్ కూడా రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కాగా.. పర్యావరణాన్ని మనం ఎలా కలుషితం చేస్తున్నామో... దానివల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామో అనే కథాంశంతో ఈ మూవీని తెరకెక్కించారు. ఇవాళ థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు ఆడియన్స్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమా చూశాక కనీసం ఒక్కరిలో మార్పు వచ్చినా సంతోషమే అని గతంలో అనసూయ అన్నారు. ఇందులో జగపతిబాబు కీలక పాత్రలో కనిపించారు.



# నేను ఒంటరినని చెప్పలేదే: కీర్తిసురేశ్



కెరీర్ ఆరంభంలో తాను ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నానని నటి కీర్తి సురేశ్ తెలిపారు. తాను నటించిన చాలా సినిమాలు బాక్సాఫీస్ వద్ద పరాజయం పొందాయని.. దాంతో చాలామంది తనని విపరీతంగా విమర్శించారని ఆమె చెప్పారు. వారి మాటల వల్ల కొన్ని సందర్భాల్లో తాను ఎంతో బాధపడ్డానని తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో చెప్పారు. అంతేకాకుండా తన రిలేషన్‌షిప్ స్టేటస్ గురించి మాట్లాడుతూ తాను సింగిల్ కాదని తెలిపారు.వర్క్ లైఫ్ విషయంలో చాలా సంతోషంగా ఉన్నా. మనసుకు నచ్చిన చిత్రాల్లో యాక్ట్ చేస్తున్నా. కెరీర్ ఆరంభంలో నేను యాక్ట్ చేసిన చాలా చిత్రాలు ఎ÷-లాప్ అయ్యాయి. దాంతో నేను ఎన్నో ట్రోల్స్ ఎదుర్కొన్నా. నాకు తెలిసి అత్యధిక ట్రోల్స్ ఎదుర్కొన్న దక్షిణాది నటిని నేనే. 'మహానటి' తర్వాత నాపై ట్రోల్స్ తగ్గాయి. విమర్శలను నేనూ స్వాగతిస్తా. వివరణాత్మక విమర్శల నుంచి కొత్త విషయాలు నేర్చుకుంటా. కానీ, కొంతమంది కావాలని నెగెటివ్ కామెంట్స్ చేస్తుంటారు. వాటిని పెద్దగా పట్టించుకోను. ఎక్కడా రియాక్ట్ కాను. కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుందని భావిస్తున్నా అని కీర్తి సురేశ్ తెలిపారు. పెళ్లి గురించి మాట్లాడుతూ.. ఇద్దరు వ్యక్తులు ఒకరికొకరు గౌరవం ఇచ్చుకుంటూ జీవితాన్ని కొనసాగించడమే పెళ్లి అని నా భావన అని అన్నారు. దీంతో విలేకరి సింగిల్‌గా ఉంటున్నారు. బోర్‌గా అనిపించడం లేదా? అని ప్రశ్నించగా.. సింగిల్ అని నేను చెప్పలేదుగా అని నవ్వుతూ బదులిచ్చారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారాయి. కీర్తిసురేశ్ రిలేషన్‌లో ఉన్నారని పలువురు నెటిజన్లు భావిస్తున్నారు. అదే విషయాన్ని ఆమె పరోక్షంగా చెప్పిందనుకుంటున్నారు. కీర్తిసురేశ్ నటించిన తాజా చిత్రం 'రఘు తాత'. సుమన్‌కుమార్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఆగస్టు 15న ఇది విడుదల కానుంది. మరోవైపు, ఆమె 'బేబీ జాన్'తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. వరుణ్ ధావన్ హీరోగా ఈ సినిమా సిద్ధమవుతోంది.


# తల్లి మనసుతో నిర్మాతగా ముత్యాల తనయుడు




గతంలో 50కి పైగా సినిమాలను తీసిన ప్రముఖ తెలుగు దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ నిర్మాతగా తొలిసారి సినీరంగంలోకి అడుగుపెట్టి నిర్మిస్తున్న చిత్రం తల్లి మనసు.. కమల్ కామరాజు, రచిత మహాలక్ష్మి, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్నీ చిత్రాన్ని ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై తెరకెక్కిస్తుండగా దర్శకత్వ శాఖలో విశేష అనుభవం గడించిన వి.శ్రీనివాస్ (సిప్పీ) దర్శకుడిగా పరిచయమవుతున్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని అన్నపూర్ణా స్టూడియోలో ఈ చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవం జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత పోకూరి బాబురావు క్లాప్ నివ్వగా, ఏషియన్ గ్రూప్ ఎం.డి. భరత్ నారంగ్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం, దర్శకుడు భీమనేని శ్రీనివాసరావు తదితరులు పూజా కార్యక్రమాలలో పాల్గొని, చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ, 'టైటిల్ ను చూస్తేనే ఇది ఎంత మంచి సబ్జెక్టు అన్నది అర్ధమవుతుంది. మా అబ్బాయి అభిరుచే ఈ బ్యానర్ స్థాపనకు కారణమయ్యింది. తల్లి పాత్ర కోసం ఎంతోమందిని ప్రయత్నించాం. ఓ మధ్య తరగతి తల్లి చుట్టూ తిరిగే చక్కటి కుటుంబ కథా చిత్రమిది. ఆమె మనోవేదన, సంఘర్షణను ఇందులో ఆవిష్కరిస్తున్నాం' అని చెప్పారు. చిత్ర నిర్మాత ముత్యాల అనంత కిషోర్ మాట్లాడుతూ,'ఒక మంచి సినిమా తీయాలన్న సంకల్పమే ఈ సినిమాకు కారణం. నాన్న పేరు నిలబెట్టేలా ఈ సినిమా ఉంటుంది. ప్రారంభం రోజు నుంచి యాభై రోజుల పాటు నిర్విరామంగా జరిగే షెడ్యూల్ తో షూటింగ్ పార్ట్ పూర్తి చేస్తాం. నవంబర్ లేదా డిసెంబర్ లో ఈ సినిమాను విడుదల చేస్తాం' అని చెప్పారు.









Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written